# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 9

శనివారం, ఆగస్టు 5, 2023




## ఐటీలో హైదరాబాద్ నెంబర్ వన్



**హైదరాబాద్, ఆగస్టు4, (వాయిస్ టుడే):** కేసీఆర్ సమర్థవంతమైన నాయకత్వం వల్లే ఐటీ అభివృద్ధిలో తెలంగాణ దూసుకుపోతోందని కేటీఆర్ ప్రకటించారు. దేశంలో ఉన్న ఐటీ పురోగతితో పోలిస్తే మన ఐటీ పురోగతి నాలుగు రెట్లు ఎక్కువగా ఉందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ అన్నారు శాసనసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా ఐటీ ఎగుమతులపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి కేటీఆర్ సమాధానం ఇచ్చారు. హైదరాబాద్‌లోని బేగంపేటలో 1987లో మొట్టమొదట ఐటీ టవర్ వచ్చిందని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు.. 27 సంవత్సరాల్లో ఐటీ రంగాల్లో రూ. 56 వేల కోట్లు ఐటీ ఎగుమతులు మాత్రమే నని, కానీ గతేడాది తెలంగాణ ప్రభుత్వం ఐటీ రంగంలో - మిగతా 2వ పేజీలో



## ఎకరం 100 కోట్లు... ప్రగతికి నిదర్శనం

**హైదరాబాద్, ఆగస్టు 4, (వాయిస్ టుడే):** ప్రభుత్వం నిర్వహించిన వేలంలో హైదరాబాద్ భూములకు అత్యధిక ధర లభించింది. ఈ వేలంలో ఎకరాకు రూ. 100 కోట్లకు పైగా ధర పలకడం తెలంగాణ పరపతికి, సాధిస్తున్న ప్రగతికి దర్పణం పడుతుందని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు తెలిపారు. ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు పోటీ పడి మరీ ఇంత ధర చెల్లించి తెలంగాణ భూములు కొనడాన్ని ఆర్థిక కోణంలో మాత్రమే కాకుండా తెలంగాణ సాధించిన ప్రగతి కోణంలో విశ్లేషించాలన్నారు. ఇంతింతై వటుడింతై అన్నట్లుగా హైదరాబాద్ నగర అభివృద్ధి సూచిక అందనంత ఎత్తుకు దూసుకుపోతున్న వర్తమాన పరిస్థితికి అద్దం పడుతున్నదని సీఎం తెలిపారు.తెలంగాణ వస్తే హైదరాబాద్ ఆగం అవుతుందని, భూముల రేట్లు పడిపోతాయని భయభ్రాంతులకు గురి చేసి.. హైదరాబాద్ ఆత్మ గౌరవాన్ని కించ పరిచిన వారి చెంప చెళ్లుమనిపించే చర్యగా ఈ భూముల ధరల వ్యవహారాన్ని అర్థం చేసుకోవాలని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ఎవరెంత నష్టం చేయాలని చూసినా.. ధృఢ చిత్తంతో పల్లెలను, పట్టణాలను - 2లో

## మళ్లీ గవర్నర్ 8 సర్కార్

2 లో

**హైదరాబాద్, ఆగస్టు 4, (వాయిస్ టుడే):** తెలంగాణలో మరోసారి గవర్నర్, గవర్నమెంట్ మధ్య లొల్లి షురూ అయ్యేట్టు కనిపిస్తోంది. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో కీలకమైన బిల్లులు ఆమోదించుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్న టైంలో కొన్నింటికి గవర్నర్ నుంచి ఆమోదం లభించకపోవడంతో వివాదానికి కారణవుతోంది. అలాంటి బిల్లుల్లో ఆర్టీసీ విలీనం బిల్లు ఒకటి ఉంది.




## రాజన ఆశీస్సులు ఏ నేతకో

### బీజేపీ, బీఆర్ఎస్‌లో టికెట్ల పోరు

### కాంగ్రెస్ నుంచి ఆది శ్రీనివాస్‌కే టికెట్?

### విద్యాసాగర్ రావు తనయుడు కూడా రేసులో

### సిటింగ్ ఎమ్మెల్యే రమేశ్‌పై పార్టీలోనే వ్యతిరేకత

### సూరమ్మ ప్రాజెక్ట్, రాజన్న ఆలయ అభివృద్ధి హామీలుగా కాంగ్రెస్ అడుగులు

**వేములవాడ:** దక్షిణ కాశీగా పేరొందిన.. ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడలో.. వచ్చే ఎన్నికల్లో రాజన్న ఆశీస్సులు ఎవరికి ఉంటాయో అనే చర్చ సాగుతోంది. నాలుగు సార్లు గెలిచిన సిటింగ్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ విషయంలో విమర్శలు, కోర్టు కేసులు.. మరోవైపు.. బీజేపీ క్రమేణా బలపడుతుండడంతో ఈసారి పోటీ ఆసక్తికరంగా ఉంటుందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

**బీఆర్ఎస్.. ముగ్గురిలో టికెట్ ఎవరికో?**

అధికార బీఆర్ఎస్‌ను పరిగణనలోకి తీసుకుంటే.. వేములవాడ నియోజకవర్గం నుంచి సిటింగ్ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌తోపాటు, చల్మెడ లక్ష్మి నరసింహారావు,

## 36 వేల కోట్లకు చేరిన ఆప్కాబ్ లావాదేవీలు

**విజయవాడ, ఆగస్టు 4, (వాయిస్ టుడే):** జయవాడలోని 'ఏ' కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంక్ (ఆప్కాబ్) వజ్రోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం జగన్‌కు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి, జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికారు. వజ్రోత్సవ వేడుకలకు సింబల్‌గా 60 గులాబీల పుష్ప గుచ్ఛంతో సీఎం జగన్‌కు మంత్రి కాకాణి స్వాగతం పలికారు. బ్యాంకు నూతన లోగో, పోస్టల్ స్టాంపును సీఎం ఆవిష్కరించారు. కొత్త బ్రాండ్ సంకల్ప్ ప్రాజెక్టును సీఎం ప్రారంభించారు. 13 డీసీసీబీలకు డివిడెండ్ల పంపిణీతో పాటు బ్యాంకు విజన్ డాక్యుమెంట్‌ను సీఎం ఆవిష్కరించారు. 1963లో ప్రారంభమైన ఆప్కాబ్.. చిన్న, సన్నకారు రైతుల అభ్యున్నతికి పనిచేస్తోంది. ఆప్కాబ్ పరిధిలో 13 జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు, 1995 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉన్నాయి. వైఎస్ జగన్ ప్రభుత్వం వచ్చాక

2 లో

## ప్రియురాలి కోసం భర్త హత్య

**మెదక్, ఆగస్టు 4, (వాయిస్ టుడే):** సంగారెడ్డి జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఓ వ్యక్తిని గుర్తు తెలియని దుండగులు దారుణంగా నరికి చంపేశారు. జిల్లాలోని రాయికోడ్ మండలం నల్లంపల్లి గ్రామంలో ఇవాళ (శుక్రవారం) ఉదయం కృష్ణ హత్యకు గురయ్యాడు. అయితే, వివరాల్లోకి వెళితే.. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియురాలి భర్తను ప్రశాంత్ అనే యువకుడు చంపేశాడు.కంట్లో కారం పొడి చల్లి, కర్రలు, రాడ్లతో కృష్ణను చితకబాదిన ప్రశాంత్ దారుణంగా హత్య చేశాడు. కృష్ణ భార్యకి అదే గ్రామంలో ఆటో డ్రైవర్ గా పని చేస్తున్న ప్రశాంత్ కి గత కొంతకాలంగా వివాహేతర సంబంధం కొనసాగుతుంది. గతంలో వివాహేతర సంబంధం కారణంగా ప్రశాంత్, కృష్ణ కుటుంబాల మధ్య గొడవలు కూడా జరిగినట్లు స్థానికులు తెలిపారు. అయితే, గొడవల కారణంగా కృష్ణ భార్య పుట్టింటికి వెళ్లిపోయింది. దీంతో తన ప్రియురాలు వెళ్లిపోవడానికి కారణం కృష్ణనే అంటూ పగ పెంచుకున్న కృష్ణ ఈ దారుణ హత్యకు పాల్పడ్డాడు. హత్య చేసిన తర్వాత రాయికోడ్ పోలీస్ స్టేషన్లో నిందితుడు లొంగిపోయాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు

2 లో

## మందు కోసం డబ్బులు ఇవ్వలేదని తల్లి హత్య

**మెదక్, ఆగస్టు 4, (వాయిస్ టుడే):** 'మాయం అయిపోతున్నాడమ్మా మనిషి అన్నవాడు" అనే పాట అక్షర సత్యం అన్పిస్తుంది ఒకోక్క సారి.. డబ్బు కోసం కొంతమంది ఎంతకైన తెగించేస్తున్నారు.. డబ్బు కోసం ఎవరి ప్రాణాలు అయినా తీయడానికి సైతం వెనుకడడం లేదు.. ఒక్క క్షణం ఆలోచించడంలేదు. ఈ కోవలోకే వచ్చే ఓ ప్రబుద్ధుడు అడిగిన డబ్బు ఇవ్వలేదు అని ఏకంగా కన్నతల్లినే చంపేశాడు..మెదక్ జిల్లా హావేలి ఘనాపూర్ మండలం తొగుట గ్రామంలో చోటుచేసుకుంది.. వివరాల్లోకి వెళ్తే..తొగుట గ్రామానికి చెందిన పుస్తె నర్సమ్మ (40)రోజువారీగా కూలి పనికి వెళ్తుండేది.అయితే నిన్న కూడా యధావిధిగా కూలి పనులకు వెళ్లి,పని ముగించుకొని రాత్రి ఇంటికి వచ్చింది..ఇంట్లో పనులు చేసుకుంటు ఉండగా తాగడానికి డబ్బులు కావాలి అని తన తల్లిని అడిగాడు చిన్నకొడుకు భాను ప్రసాద్.. అయితే తన దగ్గర డబ్బులు లేవు అని చెప్పింది తల్లి నర్సమ్మ..నీ దగ్గర డబ్బులు ఉన్నాయి అని, కానీ నువ్వు కావాలనే డబ్బులు ఇవ్వడం లేదు అని తల్లితో వాగ్వాదం చేసాడు భాను ప్రసాద్.. ఈ నేపథ్యంలో తల్లి, కొడుకుల మధ్య మాట మాట పెరిగింది..గొడవ పడుతూ

2 లో

## వరద సాయమేదీ?... 8 మీకు మాట్లాడే హక్కు లేదు!

### శాసనసభలో శ్రీధర్‌బాబు వర్సెస్ మంత్రి కేటీఆర్

- భారీ వర్షాలు, వరదలతో 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్న శ్రీధర్‌బాబు
- రైతులకు రూ.1,500 కోట్లు నష్ట పరిహారంగా ఇవ్వాలని డిమాండ్
- ఉచిత విద్యుత్ వద్దన్న వారికి రైతుల గురించి మాట్లాడే హక్కు లేదన్న కేటీఆర్
- 'మూడు గంటల విద్యుత్ అంశం'పై కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని డిమాండ్



**హైదరాబాద్:** భారీ వర్షాలు, వరదల నష్టం, బాధితు లకు ఆర్థిక సాయం అంశాలపై అసెంబ్లీలో శుక్రవారం జరి గిన స్వల్పకాలిక చర్చ అధికార, విపక్షాల మధ్య తీవ్రస్థాయిలో మాటల యుద్ధానికి దారితీసింది. కాంగ్రెస్ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూ పుతూ విమర్శలు చేస్తుండగా.. పలువురు మంత్రులు అడ్డుకు న్నారు. దీంతో సీఎల్పీ నాయకుడు భట్టి విక్రమార్క అధికార పార్టీపై విరుచుకుపడ్డారు. ఇదే సమయంలో మంత్రి కేటీఆర్ వర్సెస్ శ్రీధర్‌బాబు అన్నట్టుగా వాదోపవాదాలు జరిగాయి.

**రైతులందరికీ పరిహారం ఇవ్వాలి..**

బీఆర్ఎస్ సభ్యుడు గండ్ర వెంకటరమణారెడ్డి ఈ చర్చను ప్రారంభించారు. రైతులకు జరిగిన నష్టానికి పరిహారం ఇవ్వాలని కోరారు. తర్వాత శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. "వరదలతో జనజీవనం అతలాకుతలమైంది. 50 మంది మరణించారు. 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. ప్రభుత్వం కేటాయించిన రూ.500 కోట్లు ఏ మాత్రం సరిపోవు. ఎకరాకు రూ.10 వేల చొప్పున రూ.1,500 కోట్లు రైతులకు చెల్లించాలి.."అని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ జోక్యం చేసుకుంటూ.. "శ్రీధర్‌బాబు వరద నష్టంపై ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారు. అవి తప్పుడు లెక్కలు. ఈసారి ఆలస్యంగానైనా వర్షాలు కురిసినందుకు ఆనందించాలి. రెండు రోజులు నీళ్లున్నా వరికి నష్టం జరగదు. సోయా, పత్తి పంటలకు మాత్రమే నీళ్లుంటే నష్టం జరుగుతుంది. శ్రీధర్‌బాబు ఇదేదీ ఆలోచించకుండా మాట్లాడుతున్నారు. కేసీఆర్ రుణమాఫీ ప్రకటన చేయగానే కాంగ్రెస్ వాళ్ల ఫ్యూజులు ఎగిరిపోయాయి. అందుకే అనవసర ఆరోపణలు చేస్తున్నారు. శాస్త్రీయంగా ఆధారాలుంటేనే మాట్లాడాలి. దుష్ప్రచారం చేయడం సరికాదు"అని పేర్కొన్నారు.

## తెలంగాణలోనే మార్గదర్శి కేసులు

**హైదరాబాద్, ఆగస్టు 4, (వాయిస్ టుడే):** మార్గదర్శి కేసులో ఏపీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. తెలంగాణ హైకోర్టు నుంచి ఏపీకి కేసుల బదిలీకి సుప్రీంకోర్టు నిరాకరించింది. కేసులను విచారించే న్యాయపరిధి తెలంగాణ హైకోర్టుక లేదంటూ ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటీషన్ ను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. న్యాయపరిధి విషయాన్ని హైకోర్టులోనే తేల్చుకోవాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన బదిలీ పిటిషన్లు కాలం చెల్లినవని చెప్పిన సుప్రీంకోర్టు ...మార్గదర్శి ఎండి శైలజాకిరణ్ పై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోవడానికి నిరాకరించింది. మెరిట్స్ ఆధారంగా ఈ కేసును విచారించి నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ హైకోర్టుకు సూచన మెరిట్స్ ఆధారంగా ఈ కేసును విచారించి నిర్ణయం తీసుకోవాలన్న జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ కెవి విశ్వనాథన్‌లతో కూడిన - 2లో

## మ్యానిఫెస్టోలో 90 శాతం పెండింగ్

**విశాఖపట్టణం, ఆగస్టు 4, (వాయిస్ టుడే):** ఎన్నికల సందర్భంగా వైసీపీ ఇచ్చిన మేనిఫెస్టోలో 90 శాతం హామీలు ఇంకా నెరవేర్చలేదని ఆరోపించారు విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు. మహా శక్తి చైతన్య రథ యాత్ర ప్రారంభం సందర్భంగా మాట్లాడిన ఆయన వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. నవరత్నాలలో హైలెట్ చేసిన ఒక్కటంటే ఒక్క హామీ కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు. మహిళలు, రాష్ట్ర అభివృద్ధి సాధించాలంటే మళ్లీ చంద్రబాబు సీఎం కావాలన్నారు గంటా శ్రీనివాస్ రావు. నేడు ప్రారంభమైన మహాశక్తి చైతన్య రథ యాత్ర నలభై రోజుల పాటు వివిధ ప్రాంతాల్లో తిరుగుతుందని అన్నారు. ఈ యాత్రతో మహిళల్లో చైతన్యం వస్తుందని తెలిపారు. ఆ దిశగానే ఈ యాత్ర సాగుతుందని వివరించారు. దివంగత ఎన్టీఆర్ మహిళలకు పెద్ద పీట వేశారని గుర్తు చేశారు. దాన్ని చంద్రబాబు కంటిన్యూ చేశారని వివరించారు. ఆస్తిలో సమాన హక్కులు, మహిళలు రిజర్వేషన్‌లు, మహిళ యూనివర్సిటీ ఏర్పాటు ఆ మహనీయుడి ఘతన అని తెలియజేశారు. చంద్రబాబు నాయుడు టైంలో - మిగతా 2వ పేజీలో

## ఎంబీబీఎస్ కోసం తెలంగాణకు ఏపీ విద్యార్థులు



**హైదరాబాద్, ఆగస్టు 4, (వాయిస్ టుడే):** ఎంబీబీఎస్ చదువు కోసం ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు పెద్ద ఎత్తున తెలంగాణకు వస్తున్నారన్నారని మంత్రి హరీష్ రావు అన్నారు. శాసనమండలిలో మంత్రి మాట్లాడుతూ.. ఏపీలోని పాత ఐదు మెడికల్ కాలేజీల్లోనే ఆంధ్రా విద్యార్థులకు 15 శాతం సీట్లు వస్తున్నాయని అన్నారు. కొత్తగా ఏర్పాటైన 26 మెడికల్ కాలేజీల్లో 100 శాతం ఎంబీబీఎస్ సీట్లు తెలంగాణ విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయి. ఉస్మానియా ఆసుపత్రిని అధునాతన సౌకర్యాలతో నిర్మిస్తామని ప్రకటించారు. ఉస్మానియా ఆసుపత్రి నిర్మాణంపై ప్రభుత్వం హైకోర్టుకు అఫిడవిట్ సమర్పించిందని తెలిపారు. విధుల్లో చేరిన ప్రభుత్వ వైద్యులకు ప్రైవేట్ ప్రాక్టీస్‌పై నిషేధం విధించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలో కొత్తగా ఎనిమిది మెడికల్ - మిగతా 3వ పేజీలో

## గవర్నర్ వద్ద ఆర్టీసీ విలీనం బిల్లు

**హైదరాబాద్, ఆగస్టు 4, (వాయిస్ టుడే):** అసెంబ్లీలో ఆర్టీసీ విలీనం బిల్ పై సస్పెన్స్ కొనసాగుతోంది. మనీ బిల్ కావడంతో.. గవర్నర్ ఆమోదానికి పంపించింది సర్కార్. బిల్‌కు గవర్నర్ ఆమోదం తెలపలేదు. గవర్నర్ ఆమోదం కోసం తెలంగాణ అసెంబ్లీ

2 లో

## ప్రతిపక్షాలపై మీనాక్షి లేఖి ఆగ్రహం

**న్యూఢిల్లీ, ఆగస్టు 4, (వాయిస్ టుడే):** కేంద్రమంత్రి మీనాక్షి లేఖి పార్లమెంట్‌లో ప్రతిపక్ష ఎంపీని సైలెంట్‌గా ఉండాలని వార్నింగ్ ఇచ్చారు. "మీరు సైలెంట్‌గా ఉండండి. మీ ఇంటికి ఈడీ ఏమీ రాదు" అని సెటైర్లు వేశారు. ఈ వ్యాఖ్యలు పెద్ద దుమారమే

2 లో

## రాహుల్‌కి సుప్రీంలో రిలీఫ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 4, (వాయిస్ టుడే):** పరువు నష్టం దావా కేసులో ఎట్టకేలకు రాహుల్ గాంధీకి ఊరట లభించింది. రాహుల్‌ని దోషిగా తేల్చిన తీర్పుపై స్టే విధిస్తూ నిర్ణయం తీసుకుంది. సుప్రీంకోర్టు తీర్పుతోనే రాహుల్ రాజకీయ భవితవ్యం

3 లో

# ఎకరం 100 కోట్లు... ప్రగతికి నిదర్శనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రగతి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ పట్టుదలకు, హైదరాబాద్ వంటి మహానగరాన్ని విశ్వనగరంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషికి దక్కిన ఫలితమని ఆయన అన్నారు. హైదరాబాద్ నగరాభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేస్తున్న హెచ్ ఎండీఏ అధికారులను, మంత్రి కేటీఆర్‌ను, హెచ్ఎండీఏ మెట్రోపాలిటన్ కమిషనర్, ఎంఏయూడీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌ను ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ అభినందించారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో గురువారం జరిగిన భూముల ఈ వేలం ద్వారా జరిగిన విక్రయంలో దేశ వ్యాప్తంగా పలు దిగ్గజ కంపెనీలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా జరిగిన వేలంలో తెలంగాణ భూములకు కనీవినీ ఎరుగని ధర పలికింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం కోకాపేటలోని నియో పోలీస్ ఫేస్ 2లో జరిగిన వేలంపాటలో ఎకరానికి రూ. 100.75 కోట్లను చెల్లించి పోటదారులు ప్లాట్లను సొంతం చేసుకున్నారు. దీంతో దేశంలోకెల్లా అత్యంత ఖరీదైన భూమిగా కోకాపేట రికార్డు నెలకొల్పింది. కోకాపేట నియోపోలీస్ భూముల ఈ వేలంలో ఎకరం రూ. 100 కోట్లు దాటి సరికొత్త చరిత్ర సృష్టించింది. ప్లాట్ నెంబర్ 10లో ఒక ఎకరం భూమి ధర రూ. 100.75కోట్లు పలికింది. ప్లాట్ నెంబర్ 11లో ఎకరం రూ. 58.25 కోట్లు పలికింది. నిధుల సమీకరణలో భాగంగా హెచ్ఎండీఏ గురువారం భూముల వేలం ప్రక్రియను చేపట్టింది. కోకాపేట్‌లోని నియో పోలీస్ లే అవుట్‌లో మొత్తం 45.33 ఎకరాలను వేలం వేస్తున్నారు.

# మళ్లీ గవర్నర్ 8 సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

టెక్నికల్‌గా ఇది ఆర్థిక బిల్లు అయినందున ముందు గవర్నర్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే ఇప్పుడు ఈ బిల్లు అనుమతి కోసం గవర్నర్ తమిళిసై వద్దకు పంపించి ప్రభుత్వం. ఈ సమావేశాల్లో కచ్చితంగా ఆర్టీసీ విలీనం బిల్లును ఆమోదించుకోవాలని భావిస్తోంది ప్రభుత్వం. శాసన సభ వర్షాకాల సమావేశాలను మూడు రోజుల్లో ముగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించుకుంది. అయితే ఇప్పటికే రెండు రోజులు సమావేశాలు పూర్తయ్యాయి. ఇంకొక రోజు మాత్రమే మిగిలి ఉంది. అయితే ఇంత వరకు గవర్నర్ నుంచి ఆర్టీసీ విలీనం బిల్లుపై ఎలాంటి కదలిక లేదు. దీనిపై బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు ఆగ్రహంతో ఉన్నారు. చాలా మంది పేదలకు న్యాయం చేద్దామని చూస్తుంటే రాజ్‌భవన్ నుంచి సానుకూల స్పందన రాలేదంటున్నారు. మొదటి నుంచి గవర్నర్ ఇదే తీరున వ్యవహరిస్తున్నారని విమర్శలు చేస్తున్నారు.

# 36 వేల కోట్లకు చేరిన ఆప్కాబ్ లావాదేవీలు

(మొదటి పేజీ తరువాయి)

రూ.36,732 కోట్ల టర్నోవర్ సాధించింది. 2019 నాటికి కేవలం రూ.13,322 కోట్ల టర్నోవర్‌కే పరిమితమైంది. వైఎస్ జగన్ ప్రభుత్వ ప్రోత్సాహంతో 4 ఏళ్లలో రూ.251 కోట్ల లాభాల్లోకి ఆప్కాబ్ వెళ్లింది. ఈ నాలుగేళ్లలో రెండు సార్లు జాతీయ అవార్డులను ఆప్కాబ్ సాధించిందిరాష్ట్ర సహకార రంగ చరిత్రలో ఈ రోజుకు ఎంతో ప్రత్యేకత ఉందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. ఆప్కాబ్ షష్టిపూర్తి జరుపుకుంటోందని.. 60 ఏళ్ళ ప్రయాణంలో ఆప్కాబ్ రైతులకు అండగా నిలబడిందన్నారు. భారత రైతు అప్పుల్లోనే పుడతాడు, అప్పుల్లోనే బతుకుతాడు, అప్పుల్లోనే చనిపోతాడు అని ఒక నానుడి ఉండేదని.. బ్యాంకింగ్ వ్యవస్థ రైతులకు దగ్గర అడుగులు వేయటంతో కీలక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. సహకార బ్యాంకులు కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆప్కాబ్ ను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించారని సీఎం తెలిపారు. ఓవర్ ఆల్ పెర్ఫార్మెన్స్‌లో కృష్ణా జిల్లా డీసీసీబీ నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి జగన్ చేతుల మీదుగా ఉత్తమ డీసీసీబీలకు అవార్డుల ప్రదానం జరిగింది.

# ప్రియురాలి కోసం భర్త హత్య

(మొదటి పేజీ తరువాయి)

నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ దారుణ హత్యపై పోలీసులు విచారణ చేస్తున్నారు. ఈ హత్య కేసులో మృతుడి భర్య హస్తం కూడా ఏమైన ఉందా అనే విధంగా పోలీసులు ఎంక్వైరీ చేస్తున్నారు.. ఎన్నాళ్ల నుంచి కృష్ణ భార్య, ఆటో డ్రైవర్ ప్రశాంత్ మధ్య అక్రమ సంబంధం కొనసాగుతుంది అనే దానిపై విచారణ జరుగుతుంది.

# మందు కోసం డబ్బులు ఇవ్వలేదని తల్లి హత్య

(మొదటి పేజీ తరువాయి)

ఆవేశంతో ఊగిపోయి భాను ప్రసాద్ కత్తితో తన తల్లి పై దాడి చేసాడుదీనితో తల్లి నర్సమ్మ అక్కడికక్కడే మృతి చెందింది.. మొదటి నుండి భాను ప్రసాద్ ఇంట్లో ఏదో ఒక గొడవ చేస్తూ తన తల్లిని ఇబ్బంది పెట్టేవారు అని చెబుతున్నారు స్థానికులు.. ఇటీవలి కాలంలో మద్యానికి బానిస అయ్యాడు అని, మద్యం కోసం సొంత తల్లిన్నే పొట్టనపెట్టుకున్న ఈ పాపాత్ముడిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు గ్రామస్తులు. మరో వైపు విషయం తెలియగానే సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు నర్సమ్మను దాడి చేసి హత్య చేసిన భాను ప్రసాద్ ని అరెస్ట్ చేసారు. ఘనపూర్ పోలీసులు.. నర్సమ్మ మృతదేహాన్ని మెదక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# ఐటీలో హైదరాబాద్ నెంబర్ వన్

(మొదటి పేజీ తరువాయి)

రూ. 57,707 ఐటీ ఎగుమతులు సాధించిందని పేర్కొన్నారు. ఇది సమర్థత గల ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందన్నారు. 2022-23లో ఐటీ ఎగుమతులు 31.4 శాతం పెరిగాయని, . ప్రముఖ ఐటీ కంపెనీలు హైదరాబాద్‌కు వచ్చాయని పేర్కొన్నారు. కొత్త రాష్ట్రం వచ్చాక 6 లక్షలకు పైగా ఐటీ ఉద్యోగాలు వచ్చాయని, . ద్వితీయ శ్రేణి నగరాలకు ఐటీ పరిశ్రమలను విస్తరిస్తోందన్నారు. ఇప్పటికే చాలా నగరాల్లో ఐటీ కంపెనీలు ప్రారంభమయ్యాయని తెలిపారు. తెలంగాణలో మతాల పంచాయతీ లేదు, కులాల మధ్య కొట్లాట లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. స్టేబుల్ గవర్నమెంట్.. ఏబుల్ లీడర్‌షిప్ వల్లే ఇదంతా సాధ్యం అయిందని విజ్ఞప్తి చేస్తున్నాను. గురుగ్రామ్‌లో ఐటీ పరిశ్రమను నాశనం చేస్తున్నారు. మణిపూర్‌లో తెగల మధ్య కొట్లాట పెట్టారని విమర్శించారు. దేశంలో మొత్తం సృష్టించిన టెక్నాలజీ జాబ్స్‌లో 44 శాతం తెలంగాణవే అని కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రంలో భూముల రేట్లు బాగా పెరుగుతున్నాయి. ఇవాళ ఎకరం ధర రూ. 100 కోట్లు పలుకుతోంది అని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రశ్నోత్తరాల సమయంలో విపక్ష సభ్యులు లేకపోవడంపై కేటీఆర్ మండిపడ్డారు. శాసనసభ సమావేశాలు 30 రోజులు జరపాలని బీజేపీ నాయకుడు ఉత్తరం రాశారని ... కాంగ్రెసోళ్లేమో 20 రోజులు జరపాల్నారు. కానీ ప్రశ్నోత్తరాల సమయంలో మేమందరం ఉన్నాం.. కానీ కాంగ్రెస్, బీజేపీల నుంచి ఒకరి చొప్పున మాత్రమే సభలో ఉన్నారని విమర్శించారు. దీన్ని బట్టి వీరికి ప్రజల మీద ఉన్న చిత్తశుద్ధి ఏంటో తెలుస్తుంది.

# రాజన ఆశీస్సులు ఏ నేతకో...

(మొదటి పేజీ తరువాయి)

ఏనుగు మనోహర్ రెడ్డిలు టికెట్ రేసులో ఉన్నారు. అయితే సిటింగ్ ఎమ్మెల్యే రమేశ్‌కు గత నాలుగు ఎన్నికల్లో గెలిచిన రికార్డ్ ఉండడంతో ఆయనకే టికెట్ ఇస్తారా? అనే చర్చ కూడా సాగుతోంది. కానీ.. చెన్నమనేనిపై జర్మనీ పౌరసత్వం కేసు ఖరారు కావడం, ద్వంద పౌరసత్వం వివాదాలు నెలకొన్నాయి. దీన్ని అనుకూలంగా తీసుకున్న బీఆర్ఎస్ పార్టీలోని ఇతర నేతలు టికెట్ కోసం ప్రయత్నాలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది.

**చెన్నమనేని వర్సెస్ చల్మెడ:**

బీఆర్ఎస్ టికెట్ విషయంలో చెన్నమనేని రమేశ్, చల్మెడ లక్షీనరసింహారావుల మధ్య తీవ్రమైన వర్గ పోరు కొనసాగుతోంది. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన చల్మెడ.. గత రెండేళ్లుగా టికెట్ విషయంలో ఆశలు పెట్టుకున్నారు. అంతేకాకుండా.. చెన్నమనేని ద్వంద పౌరసత్వంపై బహిరంగంగానే విమర్శలు చేస్తున్నారు. దీంతోపాటు.. తన మెడికల్ కాలేజ్ తరఫున ఉచిత వైద్య శిబిరాలు, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరంతరం ప్రజల్లో ఉంటున్నారు. ఇదే సమయంలో చెన్నమనేని ప్రజలకు అందుబాటులో ఉండరనే విమర్శలు సొంత పార్టీతోపాటు విపక్ష పార్టీలు కూడా విమర్శలు గుప్పిస్తున్నాయి. దీన్ని తనకు అనుకూలంగా మలచుకుని టికెట్ తనకే వస్తుందనే ఆశాభావంతో చల్మెడ అడుగులు వేస్తున్నారు.

మరోవైపు.. బీఆర్ఎస్‌కే చెందిన మరో నేత.. ఏనుగు మనోహర్ రెడ్డి సైతం పార్టీ టికెట్ రేసులో ఉన్నారు. కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన మనోహర్ రెడ్డి.. గత ఎన్నికల్లో చెన్నమనేని విజయంలో కీలక పాత్ర పోషించారనే అభిప్రాయలు వినిపిస్తున్నాయి. అయితే.. తనకు పార్టీలో సరైన స్థానం లభించలేదనే అసంతృప్తితో ఉన్నారు. సిరిసిల్ల కోఆపరేటిక్ ఎలక్ట్రిక్ సొసైటీ (సెస్) చైర్మన్‌గా పోటీ చేయాలని భావించినా.. బీఆర్ఎస్ అధిష్టానం వారించడం, ఇతర పదవులపై స్పష్టమైన హామీ ఇవ్వడంతో సెస్ చైర్మన్ పోటీ ఆలోచన విరమించుకున్నారు. కానీ ఆ తర్వాత కూడా ఎలాంటి ప్రాధాన్యం లేకపోవడంతో.. ఇప్పుడు టికెట్ కోసం పట్టుబడుతున్నారు. ఒకవేళ బీఆర్ఎస్ నుంచి టికెట్ రాకపోతే స్వతంత్ర్య అభ్యర్థిగా నిలబడేందుకు సైతం సన్నిహితులతో చర్చిస్తున్నట్లు తెలుస్తోంది.

దీంతో.. బీఆర్ఎస్‌లో టికెట్ల కోసమే త్రిముఖ పోరు కొనసాగుతోందని.. ఎవరికి టికెట్ ఇచ్చినా ఇతరులు వ్యతిరేకంగా పావులు కదపడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**బీజేపీలోనూ అదే పరిస్థితి:**

మరోవైపు.. బీజేపీలోనూ నియోజకవర్గంలో ముగ్గురు నేతల మధ్య టికెట్ కోసం పోటీ జరుగుతోంది. జెడ్పీ చైర్‌పర్సన్ తుల ఉమ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణలు ఈ రేసులు ముందు వరుసలో ఉన్నారు. వాస్తవానికి 2021లోనే సిటింగ్ ఎమ్మెల్యే చెన్నమనేనికి వ్యతిరేకంగా కోర్టు తీర్పు రావడంతో ఇక్కడ ఉప ఎన్నికలు జరుగుతాయని.. అంచనా వేసిన బీజేపీ.. తుల ఉమను తమ అభ్యర్థిగా ప్రచారంలోకి తీసుకెళ్లింది. అయితే ఉప ఎన్నికలు జరగకపోవడం, ఈ సమయంలోనే ప్రతాప రామకృష్ణ సైతం ప్రజల్లో తిరుగుతూ.. తన బలాన్ని నిరూపించుకుని టికెట్ కోసం పోటీలో ఉన్నట్లు తెలుస్తోంది.

**తెరపైకి.. విద్యాసాగర్ కుమారుడు:**

బీజేపీ పార్టీకి నియోజకవర్గంలో ప్రధాన సమస్యగా మారిన విషయం.. మహారాష్ట్ర మాజీ గవర్నర్, మాజీ కేంద్ర సహాయ మంత్రి సీహెచ్ విద్యాసాగర్ రావు తనయుడు వికాస్ రావు అనూహ్యంగా టికెట్ రేసులో తెరపైకి వచ్చారు. దీనికి విద్యాసాగర్ రావు మద్దతు కూడా ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. టికెట్ రేసులో ఉన్న వికాస్‌రావు.. గత కొన్ని నెలలుగ నియోజకవర్గంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తన తండ్రికి పార్టీ పట్ల ఉన్న నిబద్ధత, అంకిత భావం తనకు కలిసొస్తాయనే భావనతో ఆయన అడుగులు వేస్తున్నారు. దీంతో బీజేపీలోనూ టికెట్ కోసమే త్రిముఖ పోరు సాగుతోంది.

**కాంగ్రెస్.. ఆది శ్రీనివాస్:**

ఇక.. కాంగ్రెస్ విషయంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఆది శ్రీనివాస్‌కే టికెట్ ఖరారైనట్లు తెలుస్తోంది. గత నాలుగు ఎన్నికల్లోనూ చెన్నమనేనికి గట్టి పోటీ ఇచ్చిన ఆది శ్రీనివాస్ నియోజకవర్గం కాంగ్రెస్‌లో మంచి పట్టు ఉంది. దీంతో ఆయనకే ఈసారి కూడా టికెట్ ఇస్తారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 2009 ఎన్నికలు, 2010 ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన ఆది శ్రీనివాస్ 2014లో బీజేపీలోకి వెళ్లి ఆ పార్టీ గుర్తుపై పోటీ చేసి ఓడిపాయారు. అయితే తిరిగి కాంగ్రెస్‌లో చేరి 2018లో కూడా పోటీ చేశారు.

**అధికార పార్టీ విపక్షనే ఆయుధంగా కాంగ్రెస్:**

ఇక.. కాంగ్రెస్ పార్టీ.. వేములవాడ నియోజకవర్గంపై అధికార బీఆర్ఎస్ విపక్షనే ఆయుధంగా చేసుకుని గెలవాలని కృషి చేస్తోంది. నియోజకవర్గ పరిధిలో దాదాపు 43 వేల ఎకరాలకు నీళ్లిచ్చే సూరమ్మ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయకపోవడం, అదే విధంగా వేములవాడ ఆలయ అభివృద్ధికి రూ. వంద కోట్లు కేటాయిస్తామని చెప్పిన కేసీఆర్ దాన్ని ఆచరణలోకి తీసుకురాకపోవడం ప్రధాన ప్రచార అస్త్రాలుగా కాంగ్రెస్ సంధిస్తోంది. అదే విధంగా మిడ్ మానేరు ప్రాజెక్ట్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వకపోవడం కూడా కాంగ్రెస్ పార్టీకి ప్రధాన ప్రచార అస్త్రంగా మారింది. దీంతో.. తమను గెలిపిస్తే.. వీటిని వెంటనే నెరవేర్చుతామనే హామీ ఇస్తోంది.

***మొత్తంగా చూస్తే.. ఈ సారి ఎన్నికల విషయంలో అధికార పార్టీలోని అసంతృప్తిని కూడా తమకు అనుకూలంగా మార్చుకుని.. ఓటర్ల ఆదరణ పొందేందుకు కాంగ్రెస్ తీవ్రంగా కృషి చేస్తోంది. బీఆర్ఎస్‌లోని కుమ్ములాటలు అటు ఓటర్లలో సైతం ఆ పార్టీపై అసంతృప్తికి కారణంగా మారుతున్నాయనే అభిప్రాయలు వినిపిస్తున్నాయి. ఇదే సమయంలో అటు బీజేపీలోనూ వర్గపోరు కొనసాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్‌కు విజయావకాశాలున్నాయనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి.***

| వేములవాడ నియోజకవర్గం ముఖ్యాంశాలు | 2009 నుంచి గెలుస్తున్న చెన్నమనేని రమేశ్ | గట్టి పోటీ ఇచ్చిన ఆది శ్రీనివాస్ | మొత్తం ఓటర్లు 2,08,713 |
|---|---|---|---|

# గవర్నర్ వద్ద ఆర్టీసీ విలీనం బిల్లు

(మొదటి పేజీ తరువాయి)

ఎదురుచూస్తోంది. న్యాయసలహా తీసుకొని సమస్యలు రాకుండా చూసుకునేందుకు ఆర్టీసీ విలీనం బిల్లు అనుమతికి సమయం కావాలన్నారు గవర్నర్ తమిళిసై. కావాలనే గవర్నర్ ఈ బిల్లుపై స్పందించలేదన్న విమర్శలపై ఆమె స్పందించారు. తనకు బిల్లు మొన్న మధ్యాహ్నం అందిందని.. కొంత సమయం అవసరమన్నిమె స్పష్టం చేశారు. అసెంబ్లీ సమావేశాలను రేపటితో ముగించాలని సర్కార్ చూస్తోంది. ఆర్టీసీ విలీన బిల్‌ను ఇవాళ కానీ రేపు గానీ వస్తే.. ఆదివారం రోజు కూడా సభ నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఒక వేళ గవర్నర్ రేపటి వరకు ఆమోదించకపోతే ప్రభుత్వం ఏం చేస్తుందనే ఆసక్తిగా మారింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని ఇటీవల రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తే ఆసంస్థలో పనిచేస్తున్న 43 373 మంది ఉద్యోగులు ప్రభుత్వ ఉద్యోగులుగా మారనున్నారు. టీఎస్ఆర్టీసీ బిల్లు వ్యవహారం గవర్నర్, గవర్నమెంట్ మధ్య మరోసారి వివాదం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. వర్షాకాల అసెంబ్లీ సమావేశాల్లో కీలకమైన బిల్లులు ఆమోదించుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్న టైంలో కొన్నింటికి గవర్నర్ నుంచి ఆమోదం లభించకపోవడంతో వివాదానికి కారణవుతోంది. టెక్నికల్‌గా ఇది ఆర్థిక బిల్లు అయినందున ముందు గవర్నర్ పర్మిషన్ తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే ఇప్పుడు ఈ బిల్లు అనుమతి కోసం గవర్నర్ తమిళిసై వద్దకు పంపించి ప్రభుత్వం. ఈ సమావేశాల్లో కచ్చితంగా ఆర్టీసీ విలీనం బిల్లును ఆమోదించుకోవాలని భావిస్తోంది ప్రభుత్వం. శాసన సభ వర్షాకాల సమావేశాలను మూడు రోజుల్లో ముగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించుకుంది. అయితే ఇప్పటికే రెండు రోజులు సమావేశాలు పూర్తయ్యాయి. ఇంకొక రోజు మాత్రమే మిగిలి ఉంది. అయితే ఇంత వరకు గవర్నర్ నుంచి ఆర్టీసీ విలీనం బిల్లుపై ఎలాంటి కదలిక లేదు. దీనిపై బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు ఆగ్రహంతో ఉన్నారు. చాలా మంది పేదలకు న్యాయం చేద్దామని చూస్తుంటే రాజ్‌భవన్ నుంచి సానుకూల స్పందన రాలేదంటున్నారు. మొదటి నుంచి గవర్నర్ ఇదే తీరున వ్యవహరిస్తున్నారని విమర్శలు చేస్తున్నారు. వర్నర్ తమిళ్ సై ప్రస్తుతం రాష్ట్రంలో అందుబాటులో లేరు.. ఆమె పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కూడా కావడంతో అక్కడ నుంచి పర్యటిస్తున్నారు. సోమవారం లేదా మంగళవారమే ఆమె హైదరా బాద్కు వచ్చే అవకాశం ఉంది. అయితే ఆర్టీసీ బిల్లు పై స్పందించిన గవర్నర్ ఇప్పటికిప్పుడు ఆమోదిం చడం సాధ్యం కాదని న్యాయపరమైన సలహాలు, బిల్లులో ఉన్న అంశాలను పరిశీలించిన తర్వాతనే ఆమోదిస్తామంటూ ప్రకటన జారీ చేశారు. దీనిపై ఆర్టీసీ కార్మిక సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నా యి. గవర్నర్ బిల్లును ఆమోదించ కపోతే చలో రాజభవన్ పిలుపునివ్వడానికి కూడా కూడా మేము సిద్ధంగా ఉన్నామంటూ చెప్తున్నారు కార్మిక సంఘాల నేతలు. అసలే ఎన్నికల సమయం ఈ అంశాన్ని అన్ని పార్టీలు రాజకీయంగా వాడుకు నేందుకు సిద్ధమవుతున్నాయి. ముందు ముందు రోజుల్లో ఆర్టీసీ విలీనం హాట్ టాపిక్ గా మార నుంది. కాగా ఈ అంశంపై ఇప్పటికే ప్రభుత్వం ఓ ప్రకటన విడుదల చేస్తుంది. ఇప్పటికే ఇబ్బంది కలిగిస్తున్న గవర్నర్ వైఖరి.. బిల్లు విషయంలో చేస్తున్న తాత్సా రం పేదలు, నిమ్న వర్గాలు అధికం గా వున్న కార్మి కుల కుటుంబాలకు మరిన్ని ఇబ్బం దులు కలిగించే ప్రమాదం ఉందని పేర్కొంది. బిల్లు ను ఆమోదించాలా లేదా అన్నది గవర్నర్ ఇష్టం. ఎన్ని రోజులు కావాలంటే అన్ని రోజులు సమయం తీసుకునే అవకాశం ఉంది. బిల్లు విషయంలో గవ ర్నర్ అభ్యంతరం చెప్పడానికి చాలా కారణాలు ఉన్నాయి. ఆర్టీసీలో కేంద్ర ప్రభుత్వ వాటా కూడా ఉంది.

# తెలంగాణలోనే మార్గదర్శి కేసులు

(మొదటి పేజీ తరువాయి)

ధర్మాసనం తెలంగాణ హైకోర్టుకు సూచించింది. మెరిట్స్ ఆధారంగా కేసును విచారించి తీర్పును వెలువరించే స్వేచ్ఛను తెలంగాణ హైకోర్టుకే ఇచ్చింది. మార్గదర్శి చిట్‌ఫండ్ కేసు బదిలీపై ఏపీ ప్రభుత్వం పిటిషన్లపై విచారణ అవసరం లేదని.. విచారణ నిర్ణయం ఇప్పటికే జరిగినందున మళ్లీ విచారణ అవసరం లేదని సుప్రీంకోర్టు అభిప్రాయం వ్యక్తం చేసింది. చెప్పాలనుకున్న విషయాలన్నీ తెలంగాణ హైకోర్టు ముందు చెప్పండని ఏపీ న్యాయవాదులకు సూచించింది. తెలంగాణ హైకోర్టు తుది ఆదేశాలు ఇచ్చాక రావచ్చని సుప్రీంకోర్టు ఏపీ న్యాయవాదులకు స్పష్టం చేసింది. వాదనల సందర్భంగా చిట్ ఫండ్ పేరుతో నిధులను సేకరించి దారి మళ్ళించారని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లారు ఏపీ ప్రభుత్వ న్యాయవాది. అలాగే.. ఆంధ్రప్రదేశ్ లోనే నేరం జరిగిందని, కాబట్టి.. కేసులన్నింటినీ ఏపీ హైకోర్టుకు బదిలీ చేయాలని వాదించారు. చిట్ ఫండ్ నిధులను హైదరాబాదు నుంచి మ్యూచువల్ ఫండ్ లోకి తరలించారని వాదించారు మార్గదర్శి తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి. కాజ్ ఆఫ్ యాక్షన్ హైదరాబాద్ లోనే ఉంది కనుక తెలంగాణలోనే విచారణ జరపాలని వాదించారు. చివరికి ఏపీ ప్రభుత్వ పిటిషన్లను ధర్మాసనం తోసిపుచ్చింది. మార్గదర్శి చిట్ పండ్స్ కేసుల విషయంలో ఏపీ ప్రభుత్వం దూకుడుగా వ్యవహరిస్తోంది. ఒక్క ఫిర్యాదుదారు లేనప్పటికీ సంస్థ అవకతవకలకు పాల్పడుతోందని నగదు మళ్లిస్తోందని ఆరోపిస్తూ.. సోదాలు నిర్వహిం చారు. అలాగే చిట్స్ ను మూసేయడానికి.. చందా దారులకు బహిరంగ నోటీసులు జారీ చేశారు. రాజకీయంగా కుట్ర చేసి వ్యాపార సంస్థను మూసి వేయడానికి జరుగుతున్న కుట్రగా మార్గదర్శి ఆరోపిస్తోంది.

# మ్యానిఫెస్టోలో 90% పెండింగ్

(మొదటి పేజీ తరువాయి)

మహిళలకు ఆర్థిక సాధికారత దిశగా దీపం పథకం, డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు ఇచ్చారని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు భారీగా హామీలు ఇచ్చి తూట్లు పొడిచారన్నారు. అమ్మఒడి అందరికీ ఇస్తామని చెప్పి కుటుంబంలో ఒక్కరికే పరిమితం చేశారని తెలిపారు. మోసపూరిత ప్రకటనలతో ప్రజలను మభ్యపెట్టారన్నారు. మళ్లీ సిగ్గు లేకుండా హామీలు 98.85 అమలు చేశామని ప్రచారం చేసుకోవడం కామెడీగా ఉందన్నారు. నవరత్నాలలో హైలెట్ చేసి చెప్పి ఒక్క రత్నమైనా పూర్తిగా అమలు చేశారా? అని ప్రశ్నించారు గంటా శ్రీనివాసరావు. మద్యపాన నిషేధం హామీకి తూట్లు పొడిచారన్నారు. దానిపై అప్పులు తేవడం తప్ప దాని అమలుపై చిత్తశుద్ధి ఎక్కడ ఉందన్నారు. జగన్ ఇచ్చిన హామీల్లోని 16 అంశాలపై మడమ తిప్పారని ఆరోపించారు. సీపీయస్ రద్దు అమలు చేయలేని...ఉద్యోగులను కూడా మోసం చేశారని విమర్శించారు. రాజధాని నిర్మాణాన్ని అయోమయంలో పడేశారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం టీడీపీ హయాంలో 75శాతం పూర్తి అయితే వైసీపీ వచ్చాక కనీసం నాలుగు శాతం కూడా చేయలేదన్నారు గంటా. ప్రత్యేక హెూదా గాలికి వదిలేశారన్నారు. మూడు వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేస్తామన్నారు ఏమందని నిలదీశారు. జాబ్ క్యాలెండర్, ప్రకృతి వైపరీత్యాలకి 4వేల కోట్లు ఇస్తామన్న హామీ ఎక్కడకు వెళ్లిందన్నారు. ఏటా డిఎస్సీ మాటలేదన్నారు. కోల్డ్ స్టోరేజ్, పంటలకు గిట్టుబాటు ధర, జర్నలిస్టులకు ఇల్లు, వృద్ధాశ్రమం, ఇస్లామిక్ బ్యాంకులు, కొత్త పరిశ్రమలు ఇవన్నీ అమలు చేశారా అని నిలదీశారు. నూటికి తొంభై తొమ్మిది శాతం పెండింగ్‌లో ఉన్నాయన్నారు గంటా శ్రీనివాస్‌రావు. మొదటి నాలుగు సంవత్సరాలు ఏమి చేయలేదని... ఇప్పుడు శంకుస్థాపనలతో హడావుడి చేస్తున్నారని ఆరోపించారు. ఇలా చేయడం వల్ల లాభం ఏంటి అని ప్రశ్నించారు. సచివాలయాలు కూడా వైసీపీ వాళ్లు కట్టినవి కాదని... టీడీపీ హయాలంలో కట్టినవేనని అన్నారు. ఆర్ 5 జోన్‌లో పేదవారికి ఇళ్లు అంటూ జగన్ హడావుడి చేశారన్నారు గంటా. నిర్మాణాలు ఆపేయాలని ఇప్పుడు కోర్టు తీర్పు ఇచ్చిందని ఆ ఖర్చంతా ఎవరు భరిస్తారని ప్రశ్నించారు. లోకేష్ పాదయాత్రలో ప్రజలు భాగస్వాములు అవుతున్నారన్నారని... మహాశక్తి కార్యక్రమంతో మహిళలు మరింత ముందుకు వస్తారని అభిప్రాయపడ్డారు.

# ప్రతిపక్షాలపై మీనాక్షి లేఖి ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

రేపాయి. ప్రతిపక్ష ఎంపీలను బెదిరిస్తున్నారంటూ విపక్షాలు పెద్ద ఎత్తున నినాదాలు చేశాయి. ఢిల్లీ సర్వీస్ బిల్‌పై చర్చిస్తున్న సమయంలో ఓ ప్రతిపక్ష ఎంపీ మీనాక్షి లేఖి ప్రసంగానికి అడ్డు తగిలారు. వెంటనే ఆమె “ఆగండి. ఆగండి. శాంతంగా ఉండండి. లేకపోతే మీ ఇంటికి ఈడీ వస్తుంది జాగ్రత్త” అని అన్నారు. దీనిపై విపక్షాలు భగ్గుమంటున్నాయి. కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు సంస్థల్ని దుర్వినియోగం చేస్తోందనడానికి ఇదే ఉదాహరణ అని విమర్శిస్తున్నాయి. ఎన్‌సీపీ ప్రతినిధి క్లైడ్ క్రాస్టో మీనాక్షి లేఖిపై విమర్శలు చేస్తూ ట్వీట్ చేశారు. ఇండియన్ యూత్ కాంగ్రెస్ కూడా ఇదే స్థాయిలో విరుచుకు పడింది. వార్నింగ్ ఇస్తున్నారా..? అంటూ ట్వీట్ చేసింది. ఇక తృణమూల్ కాంగ్రెస్ ప్రతినిధి సాకేత్ గోఖలే ట్విటర్‌లో అసహనం వ్యక్తం చేశారు. ఆమె వ్యాఖ్యలు షాకింగ్‌గా ఉన్నాయని అన్నారు. “కేంద్రమంత్రి మీనాక్షి లేఖి పార్లమెంట్‌లోనే ప్రతిపక్ష ఎంపీలను బెదిరించిన తీరు షాకింగ్‌గా ఉంది. సైలెంట్‌గా ఉండండి లేదంటే ఈడీ వస్తుందని హెచ్చరిస్తున్నారా..? ఇంత బహిరంగంగా కేంద్రమంత్రులు వార్నింగ్ ఇస్తున్నారు. అంటే పార్లమెంట్‌లో మాట్లాడినందుకే ఇలా బెదిరిస్తారా..”బీఆర్ఎస్ ఎంపీ ఏనుగు భరత్ రెడ్డి కూడా మీనాక్షి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. బీజేపీ మంత్రులు ఇలా పార్లమెంట్‌లోనే ప్రతిపక్షాలకు వార్నింగ్ ఇవ్వడం సిగ్గుచేటు అని మండి పడ్డారు. ప్రసంగించే సమయంలో ఆప్‌పైనా విమర్శలు చేశారు మీనాక్షి లేఖి. ఢిల్లీలోని పాలనా వ్యవహారాలపై కేంద్రానికే సగం అధికారం ఉంటుందని స్పష్టం చేశారు. అరవింద్ కేజ్రీవాల్‌కి పావు వంతు అధికారాలు మాత్రమే ఉంటాయని, అందుకే ఆయన పావువంతు సీఎం అని సెటైర్లు వేశారు. ఢిల్లీ ఆర్డినెన్స్ బిల్‌పై ఇప్పటికే పార్లమెంట్‌లో వాగ్వాదం జరుగుతోంది. ప్రతిపక్షాలు కూటమిపై కాకుండా ఢిల్లీపై దృష్టి పెడితే బాగుంటుందని చురకలు అంటించారు అమిత్ షా. సుప్రీంకోర్టు తీర్పునీ లెక్క చేయకుండా బిల్ తీసుకొచ్చారన్న ఆరోపణల్ని కొట్టిపారేశారు. ఢిల్లీలో పాలనా వ్యవహారాల్లో కేంద్రం జోక్యం చేసుకోవచ్చని, ఆ అధికారం రాజ్యాంగమే ఇచ్చిందని తేల్చి చెప్పారు. కొందరు తమ అవినీతి ఎక్కడ బయటపడుతుందో అన్న భయంతోనే ఈ బిల్‌ని వ్యతిరేకిస్తున్నారని ఆప్‌పై విమర్శలు చేశారు. ఆప్ అవినీతినీ ప్రస్తావించారు.

# రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల రెండవ కన్వెన్షన్ సమావేశం.. పలు సమస్యలపై చర్చ

## ఆల్ యూనివర్సిటీస్ టీచర్స్ అసోసియేషన్ ఏర్పాటు



**తార్నాక, ఓయూ క్యాంపస్, ఆగస్టు 4 (వాయిస్ టుడే ప్రతినిధి):** ఈరోజు తెలంగాణలోని ఆల్ యూనివర్సిటీస్ రెండవ కన్వెన్షన్ సమావేశం ఓ యూ లోని ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశం లో వివిధ అంశాలపై చర్చ జరిపారు ప్రధానంగా రిక్రూట్మెంట్, సూపర్అన్నియేషన్, సి.పి.ఎస్. పెన్షన్ సిస్టం, హెల్త్ కార్డ్స్, యుజిసి అరియర్స్, యూనివర్సిటీ యొక్క నిధులు, అంశాల మీద చర్చ జరిగిందని యు జి సి డీన్ ప్రొఫెసర్ మల్లేశం తెలిపారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వైస్ చైర్మన్ ప్లానింగ్ బోర్డ్ ఆఫ్ తెలంగాణ బి.వినోద్ కుమార్ హాజరయ్యారు వీరితో పలు అంశాలు చర్చించామని తప్పకుండా అన్ని విషయాలు పరిష్కరిస్తారని హామీ ఇచ్చారని అన్నారు ఇదే సందర్భంలో తెలంగాణలోని అన్ని యూనివర్సిటీలకి కలిపి తెలంగాణ స్టేట్ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ (టీఎస్ అవుట) గా కొత్త బాడీని ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు ప్రొఫెసర్ మల్లేశం. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన బి.వినోద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యునివర్సిటీల నుంచి ప్రతినిధులు వచ్చారని వారితో అనేక సమస్యలపై చర్చించామని ముఖ్యంగా కాంటెంపరరీ ఇష్యూస్ ఆఫ్ హైయర్ ఎడ్యుకేషన్, పాసిబుల్ సొల్యూషన్స్ కన్సర్న్ ఆఫ్ యూనివర్సిటీ టీచర్స్ ఆఫ్ టీ.ఎస్, అంశం చర్చ జరిపామని ఈ సమావేశానికి శాసనమండలి సభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి శాసనమండలి సమావేశం కొనసాగుతున్నందున రాలేకపోయారని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నత విద్యపై ఏ విధంగా ఉండాలి అనే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తరపున కోరడం జరిగిందన్నారు సైన్స్ అండ్ టెక్నాలజీ ప్రభుత్వానికి సాంకేతిక విద్య పట్లా సామాజికత పట్ల టీచింగ్ ఫ్యాకల్టీ విశ్వవిద్యాలయాలే రీసెర్చ్ సెంటర్లు గా మారాలని, సైన్స్ అండ్ టెక్నాలజీ తో పాటు సోషల్ సైన్స్ పై సమాజంలో ఉన్నటువంటి వివిధ సమస్యలకు సామాజిక సమస్యలకు జవాబు చెప్పేది విశ్వవిద్యాలయా లని అన్నారు, తెలంగాణ రాష్ట్రం సాధించిన తర్వాత ఎన్నో సమస్యలు పరిష్కరించామని ఈ సమస్యల పరిష్కారం సరిపోదని విద్యా,వైద్యం పట్ల శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి ఆలోచన పెట్టి పెట్టారని ప్రతి జిల్లాలో 120 మంది సూపర్ స్పెషాలిటీ డాక్టర్లతో జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఉండబోతున్నారని 33 జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో తో పాటు హైదరాబాద్ నగరంలో ఐదు పెద్ద ఆసుపత్రులు మెడికల్ కాలేజీల తోపాటు సూపర్ స్పెషాలిటీ డాక్టర్స్ తో పిజి సెంటర్ స్టార్ట్ అవుతాయన్నారు, విద్యా విధానంతో గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు ఏ విధంగా తీర్చిదిద్దాలో ఆలోచించవలసిన అవసరం ఉందని ఉన్నత విద్యను ఎలా ముందుకు తీసుకెళ్లాలో సైన్స్ అండ్ సోషల్ సైన్స్ తో పాటుగా ఎలా ముందు తీసుకెళ్లాలో టీచర్స్ అసోసియేషన్లో మాట్లాడడం జరిగిందని, వీటితోపాటుగా టీచింగ్ ఫ్యాకల్టీ సమస్యలు చాలా ఉన్నాయని అసిస్టెంట్ ప్రొఫెసర్ అండ్ ప్రొఫెసర్ పోస్టులు చాలా ఖాళీ ఉన్నాయని చాలా దురదృష్టమని అన్నారు వివిధ కారణాలవల్ల రిక్రూట్మెంట్ ఆలస్యమైందని ప్రత్యేకంగా రిక్రూట్మెంట్ కొరకు ఒక బోర్డు ఏర్పాటు చేసి రిక్రూట్మెంట్ చేసుకోవాలని 2016 లోనే చెప్పామన్నారు కానీ బోర్డు రిక్రూట్మెంట్ విషయంలో గవర్నర్ ఫైలు తిప్పి పంపడం జరిగిందని ఈ విషయం రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లే ఆలోచనలో ఉన్నామన్నారు. వీటితోపాటుగా రిటైర్మెంట్ ఏజ్ పెన్షన్ విధానం ప్రస్తుతం ఉన్న ఎల్.ఐ.సి లింక్ పెన్షన్ సి.పి.ఎస్ గా మార్చే విషయమై అధికారులతో చర్చించి పరిష్కరించే ఆలోచనలో ఉన్నట్టుగా తెలిపారు అలాగే టీచింగ్ ఫ్యాకల్టీ హాస్పిటల్ హెల్త్ కార్డ్స్ వంటి విషయాలపై చర్చించామన్నారు యూనివర్సిటీ అక్రిడేషన్ గురించి మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో టీచింగ్ ఫ్యాకల్టీ లేకపోతే రానున్న రోజుల్లో ఎన్నో సమస్యలు ఎదురవుతాయని రిక్రూట్మెంట్ చేయవలసిన అవసరం ఉందని ఈ సమస్యల పరిష్కారానికి ఒక అభిప్రాయం వచ్చామని ఈ విషయాలన్నీ కూడా విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని దీనిలో భాగంగా నేను, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ శ్రీమతి వాణి కలిసి సమస్యల పరిష్కారానికి మా వంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తామని అన్నారు.

# ఇది సువర్ణ అవకాశమం

### హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ



**అబిడ్స్, ఆగస్టు 04 ( వాయిస్ టుడే):** దివ్యంగుల జీవితంలో వెలుగులు నింపేందుకు శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్ ముందుకు రావడం అభినందనీయమని... హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. పేదవాళ్లకు సేవచేయడం అంటే భగవంతుడికి సేవచేయడం అని ఆయన అభిప్రాయపడ్డారు. ట్రస్ట్ చైర్మన్ జగదీష్ బాబు ఆధ్వర్యంలో హైదరాబాద్ అబిడ్స్ బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ లో పలువురు దివ్యంగులకు.. ట్రై సైకిల్స్ , విల్ ఛైర్స్ , కాళ్ళు , చేతులు లేని వారికి కృత్రిమ అవయవాలు , హియరింగ్ మిషన్లను బండారు దత్తాత్రేయ పంపిణీ చేశారు. ఈ సంస్థ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, ఛత్తీస్ ఘడ్ రాష్ట్రాలలో పలు సేవా కార్యక్రమాలు చేయడాన్ని ఆయన కొనియాడారు. ఎంతోమంది అనుకోని ప్రమాదాల్లో అవయవాలు పోగొట్టుకొని వికలాంగులుగా మారుతున్నారని... అలాంటి వారికి ఇది సువర్ణ అవకాశమన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని... అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. దివ్యాంగుల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా అనేక సంక్షేమ పథకాలు, సేవా కార్యక్రమాలు చేపడుతోందని బండారు దత్తాత్రేయ తెలిపారు. గత 25 ఏళ్లుగా తమ ట్రస్ట్ ద్వారా ఇప్పటి వరకు 25లక్షల మందికి కృత్రిమ అవయవయాలను పంపిణీ చేసినట్లు... ఈ రోజు మూడు జిల్లాలకు చెందిన 148మంది దివ్యాంగులు కృత్రిమ అవయవయాలను... గవర్నర్ బండారు దత్తాత్రేయ చేతుల మీదుగా అందించినట్లు... ట్రస్ట్ చైర్మన్ జగదీష్ బాబు తెలిపారు.

## రానున్న ఎన్నికల్లో బీజేపీకి ఆర్టీసీ కార్మికులు తగిన బుద్ధి చెప్పాలి: ఎమ్మెల్యే కృష్ణారావు



**కూకట్ పల్లిబీ ఆగష్టు 04(వాయిస్ టుడే):** కూకట్ పల్లి ఆర్టీసి డిపోలో ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి కార్మికులతో పాటు బాలానగర్,ఫతేనగర్ డివిజన్ల కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలపెట్టుకునే నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. బీజేపీ నేతలు గవర్నర్ ను అడ్డుపెట్టుకుని ఆర్టీసి కార్మికుల పొట్టకొడుతున్నరని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ధ్వజమెత్తారు. ఎవరు ఎన్ని అడ్డంకులు తీసుకువచ్చినా ఆర్టీసి కార్మికుల ఆశయాలను సీఎం కేసీఆర్ నెరవేరుస్తారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్ కు ఆర్టీసీ కార్మికులందరం మద్దతుగా నిలుస్తామని ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు తెలపడం హర్షణీయమన్నారు.


## ఎంబీబీఎస్ కోసం తెలంగాణకు ఏపీ విద్యార్థులు

(మొదటి పేజీ తరువాయి)

కాలేజీలు ప్రారంభం కానున్నాయి. సీఎం కేసీఆర్ వైట్, పింక్, గ్రీన్, బ్లూ విప్లవం తీసుకొచ్చారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్, టీడీపీలు 60 ఏళ్లలో 2 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తే, కేసీఆర్ సర్కార్ తొమ్మిదేళ్లలో 29 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిందన్నారు. దేశంలోని మొత్తం ఎంబీబీఎస్ సీట్లలో 43 శాతం తెలంగాణ విద్యార్థులు సాధిస్తున్నారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్ తర్వాత తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. అలాగే కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ దేశానికే డాక్టర్లను తయారుచేస్తోందని మంత్రి అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది ప్రజా సమస్యల్ని పరిష్కరిస్తుంది

### జిల్లా పార్టీ అధ్యక్షులు నంది కంటి శ్రీధర్ పిలుపు



**కూకట్ పల్లిబీ ఆగష్టు 04(వాయిస్ టుడే):** కూకట్ పల్లి నియోజక వర్గం బోయిన్ పల్లి లోని పీసీసీ కార్యదర్శి, కంటెస్టెడ్ కార్పొరేటర్ దండుగుల యాదగిరి నివాసంలో శుక్రవారం హత్ సే హత్ జోడో యాత్ర గురించి చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందికంటి శ్రీధర్, పీసీసీ సభ్యులు, మాజీ కార్పొరేటర్ గొట్టిముక్కల వెంగళ్ రావు, టీపీసీసీ అధికార ప్రతినిధి, పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం, గాలి బాలాజీ, ఏ బ్లాక్ అధ్యక్షులు పి. నాగి రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు గోపిశెట్టి రాఘవేందర్, టోచర్, తూము వేణు, తూము సంతోష్ పటేల్, ఎం.యుగంధర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సంధర్బంగా నందికంటి శ్రీధర్ మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజక వర్గం లో నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి కట్టుగా హత్ సే హత్ జోడో యాత్ర చేసి ప్రజా సమస్యలపై ఇంటింటికి తిరిగి తెలుసుకోవాలని నాయకులు అందరిని ఆదేశించారు. అదేవిధంగా వెంటనే హత్ సే హత్ జోడో యాత్ర ప్రారంభించాలని తెలియచేసారు. కూకట్ పల్లి నియోజక వర్గం లో అన్ని డివిజన్ ల కమిటీలు పూర్తయ్యాయని ఇంకా కావాల్సిన కమిటీలు కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బోయిన్ పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ యాదవ్, బాలాజీ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణ రాజ్ పుత్, బాలానగర్ డివిజన్ ప్రెసిడెంట్ మధు గౌడ్, కూకట్ పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మేకల రమేష్, కేపీహెచ్ బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్, ఫతే నగర్ డివిజన్ ప్రెసిడెంట్ కుక్కల రమేష్, బేగంపేట్ డివిజన్ ప్రెసిడెంట్ జాన్ దేవదానం, అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ షఫీయుద్దీన్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, డివిజన్ మహిళా ప్రెసిడెంట్స్ రేణుక, రాధా, విజయ లక్ష్మి, క్రిష్ణ వేణి, జ్యోతి, గంధం చంద్ర శేఖర్, రమేష్ బాబు, శామ్యూల్, జహంగీర్, కిరణ్ గౌడ్, సునీల్ యాదవ్, హేమంత్, మహేందర్, నరసింహ యాదవ్, రాము, రవి ఖండేకర్, అరుణ్ గౌడ్, అఖ్బర్, నయీం, ప్రదీప్ సింగ్ సిద్ధూ, శేఖర్ గౌడ్, శేఖర్ గజానంద్, జల్లా శివ, ప్రవీణ్ గౌడ్, మహేష్ గౌడ్, అరుణ్ పిళ్ళై, నయీం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాహుల్‌కి సుప్రీంలో రిలీఫ్

(మొదటి పేజీ తరువాయి)

ఆధారపడి ఉందన్న వాదనల నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు కాంగ్రెస్‌కి ఉపశమనం కలిగించింది. కోర్టులో రాహుల్ తరపున వాదించిన అభిషేక్ మను సింఘ్వీ కొత్త వాదన తెరపైకి తీసుకొచ్చారు. రాహుల్ గాంధీపై పరువు నష్టం దావా వేసిన పూర్ణేష్ మోదీ ఇంటి పేరు "మోదీ" కాదని, అది భూటాల అని వివరించారు. అలాంటప్పుడు ఇది పరువు నష్టం కిందకు ఎలా వస్తుందని వాదించారు అభిషేక్. దేశంలో మోదీ ఇంటి పేరుతో 13 కోట్ల మంది ఉన్నారని, కానీ కేవలం బీజేపీకి చెందిన వాళ్లు మాత్రమే దీనిపై అనవసరంగా రియాక్ట్ అవుతున్నారని అన్నారు. ఈ కేసులో కావాలనే రాహుల్ గాంధీకి గరిష్ఠ శిక్ష వేశారని ఆరోపించారు. ఈ కారణంగా ఆయన 8 ఏళ్ల పాటు రాజకీయాలకు దూరంగా ఉండాల్సి వస్తుందని, ఇదంతా కుట్ర అని వాదించారు సింఘ్వీ. ఈ కేసు కారణంగా రాహుల్ పార్లమెంట్ సమావేశాలకు హాజరు కాలేకపోతున్నారని వివరించారు. ఈ వాదనలు విన్న సుప్రీంకోర్టు...రాహుల్‌ని దోషిగా తేల్చిన తీర్పుపై స్టే విధించింది. రాహుల్‌కి రెండేళ్ల జైలు శిక్ష విధించడానికి సరైన కారణమేదీ ట్రయల్ కోర్టు చూపించలేదని జస్టిస్ పీకే మిశ్రా ఈ సందర్భంగా ప్రస్తావించారు. "ఆయన కాస్త అభ్యంతరకరంగా మాట్లాడారన్నది వాస్తవమే. పబ్లిక్ లైఫ్‌లో ఉండే వ్యక్తులు ప్రసంగించేటప్పుడు జాగ్రత్తగా ఉండాలి. అయినా...ట్రయల్ కోర్టు జడ్జ్ రాహుల్ రెండేళ్ల జైలు శిక్ష వేయడానికి కారణమేంటన్నది స్పష్టంగా చెప్పలేదు. ఇంత గరిష్ఠ శిక్ష వేయాల్సిన అవసరం ఏమొచ్చిందో అర్థం కాలేదు. ఒక్క రోజు శిక్ష తగ్గించి వేసినా రాహుల్ ఎంపీ సభ్యత్వం కోల్పోయి ఉండే వారు కాదు"- జస్టిస్ బీఆర్ గవాయ్

ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు రాహుల్‌ని దోషిగా తేల్చిన తీర్పుపై స్టే విధిస్తూ నిర్ణయం తీసుకుంది. "ఈ వాదనలు పరిశీలించిన తరవాత రాహుల్‌కి గరిష్ఠ శిక్ష వేయడానికి గల కారణాలను ట్రయల్ కోర్టు ఇవ్వలేదని స్పష్టమవుతోంది. అందుకే... రాహుల్‌ని దోషిగా తేల్చిన తీర్పుపై స్టే విధిస్తున్నాం"- సుప్రీంకోర్టు రాహుల్ వ్యాఖ్యల్ని ఉద్దేశపూర్వకంగానే తీవ్రమైన నేరంగా పరిగణించారని, ఇది బెయిలబుల్ అఫెన్స్ అని తేల్చి చెప్పారు అభిషేక్ సింఘ్వీ."ఇది బెయిలబుల్ కేసు. ఆయన సమాజానికి వ్యతిరేకంగా ఏమీ మాట్లాడలేదు. ఎవరినీ కిడ్నాప్ చేయలేదు. హత్యా చేయలేదు. అయినా ఆయన వ్యాఖ్యల్ని తీవ్రమైన నేరంగా ఎలా పరిగణిస్తారు..? రాహుల్ గాంధీ క్రిమినల్ కాదు. బీజేపీ నేతలు కావాలనే ఆయనపై ఎన్నో కేసులు పెట్టారు" *- అభిషేక్ సింఘ్వీ, రాహుల్ తరపు న్యాయవాది*

# శ్రావణమాసంలో బోనం సమర్పించుకున్న నరసింహ శివ సత్తి



**అంబర్ పెట్, ఆగస్ట్ 4 (వాయిస్ టూ డే):** హైదరాబాద్ లో బోనాల పండుగ కన్నుల పండుగా ఘనంగా నిర్వహించారు. మైసమ్మ, నల్ల పోచమ్మ ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డప్పు వాయిద్యాలు, శివ సత్తుల పూనకాల విన్యాసాల నడుమ మహిళల బోనాలతో ఊరేగింపుగా వెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. రామంతపూర్ వెంకట రెడ్డి నగర్ లో బోనాల పండుగ అంగరంగ వైభవంగా జరిగింది పండుగ సందర్భంగా నల్ల పోచమ్మ అమ్మవారి కు భక్తులు పూజ చేసి నైవేద్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు ఈ సందర్భంగా నరసింహ శివసతీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేకగా పూజలు చేశారు తొట్టెల ఊరేగింపు నిర్వహించారు అలాగే కాలనీవాసులు చందు ,సందీప్, విశ్వం, నాగులు, సాయి తదితరులు నాయకులు పాల్గొన్నారు...

# ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థుల ఆందోళన



**తార్నాక, ఓయూ క్యాంపస్: ఆగస్టు 4 (వాయిస్ టుడే ప్రతినిధి):** తెలంగాణ స్టేట్ లో అన్ని యూనివర్సిటీల టీచర్స్ రెండవ కన్వెన్షన్ ను ఈ రోజు ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేశారు, ఈ సమావేశానికి బి.ఆర్.ఎస్. నాయకుడు వినోద్ కుమార్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ప్రొఫెసర్ లింబాద్రి మరియు ఉపకులపతి రవీందర్ లు హాజరుకా నున్నారు, విషయం తెలుసుకున్న విద్యార్థులు వారిని అడ్డుకోవాలని ఆర్ట్స్ కళాశాల ముందు బైఠాయించారు ఈ విషయాన్ని గమనించిన ఉపకులపతి రవీందర్ ఆర్ట్స్ కళాశాల వద్దకు వచ్చి వెనుతిరిగి వెళ్ళిపోయారు, ఈ ఘటనలో విద్యార్థులు మాట్లా డుతూ గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు, ఒకే నెలలో గురు కుల మరియు గ్రూప్ 2, ఇతర పరీక్షలు ఉండడం వల్ల విద్యార్థులు ఇబ్బందికి గురవు తారని, అందువల్ల గ్రూప్ టు పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర టీచర్స్ కన్వెన్షన్‌లో బి.అర్.ఎస్‌నాయకులు వినోద్, ప్రొఫెసర్ లింబద్రిలు పాల్గొన్నారు.

# పూజ స్టోర్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



**తార్నాక, ఓయూ క్యాంపస్: ఆగస్టు 4 (వాయిస్ టుడే ప్రతినిధి):** శ్రీ రుద్ర పూజ స్టార్స్ బ్రాంచ్ లు హైదరాబాద్ మొత్తం విస్తరించాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అన్నారు.నాచారంలో శ్రీ రుద్ర పూజ స్టోర్ న ముఖ్య అతిథిగా హాజరై ఆయన ప్రారంభించారు. శ్రీ రుద్ర పూజ స్టోర్ ప్రారంభించిన నిర్వాహకులు వేముల కిరణ్ కు వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు.భగవంతునికి సంబంధించిన అన్ని కార్యాలకు పూజ సామగ్రి ఇక్కడ లభిస్తాయి.శ్రీ రుద్ర పేరుతో చాలా కాలం నుండి ఆయిల్ కంపెనీ నాచారంలో ఉంది అన్నారు.నాణ్యమైన పూజ సామగ్రి ఇక్కడ లభిస్తాయి.ప్రజలు అందరూ తమకు కావాల్సిన సామగ్రి తీసుకోవచ్చు అన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో మరింత అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరికసుధాకర్, మేకల ముత్యంరెడ్డి, కాటపల్లి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బోరబండలో డబల్ బెడ్ రూమ్ ఇల్లులు అందరికీ ఇవ్వాలి: గౌతమ్ రావు డిమాండ్



**జూబ్లీహిల్స్ ఆగస్ట్ 4 (వాయిస్ టుడే):** కల్వకుంట్ల ప్రభుత్వం ఇండ్లు లేని నిర్భాగ్యులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తామని హామీతో చాలామంది దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అలాంటి ఆశవాహుల దగ్గరికి వెళ్లి సమాచారాన్ని సేకరించి. ఆగస్టు 2023, 7వ తేదీన ఇందిరాపార్క్ వద్ద బీజేపీ తెలంగాణ అధ్యక్షులు జి. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో జరగబోయే మహా ధర్నా కార్యక్రమానికి బొరబండ డివిజన్ లోని రాజ్ నగర్ ప్రాంతములోని ఆశావహులను ఆహ్వానించడానికి అధ్యక్షులు కొత్త వెంకటేష్ గారి ఆధ్వర్యంలో కలవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ గౌతమ్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లంకల దీపక్ రెడ్డి, బిజెపి మహిళా మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పద్మా వీరపరిని, జిల్లా ఉపాధ్యక్షులు కిలారి మనోహర్, జూబ్లీహిల్స్ కన్వీనర్ గంగరాజ్, శక్తి కేంద్రం ఇంచార్జ్ కృష్ణ మోహన్, బూత్ అధ్యక్షులు సంజీవ్, భాస్కర్, దినేష్, సురేష్ గౌడ్, కాట్రాజ్ రాజ్ కుమార్, రాజేందర్, కుమార్ నాయక్, గణేష్ గౌడ్, గణేష్ రెడ్డి, కృష్ణ, శ్రీనివాస్, అనూప్, కిరణ్, బోస్, మహేష్, ప్రశాంత్, మిగతా నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గౌతమ్ రావు మాట్లాడుతూ ఎలక్షన్ ముందు స్థానికైనా శాసనసభ్యులు మాగంటి గోపీనాథ్ బోరబండలో ఉన్న నిరుపేదలకు అభాగ్యులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టిస్తా అని వాగ్దానాలు చేసి మొండి చేయి చూపించారు రాబోయే రోజుల్లో జూబ్లీహిల్స్ గడ్డపై భారతీయ జనతా పార్టీ కాషా జండా ఎగరవేసి అభాగ్యులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని ఉద్ఘాటించారు

# సంజయ్‌కు స్వాగతం పలికిన వడ్డేపల్లి రాజేశ్వరరావు



**కూకట్ పల్లిబీ ఆగష్టు 04(వాయిస్ టుడే):** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులై శుక్రవారం ఢిల్లీ నుండి రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా శంషాబాద్ ఎయిర్ పోర్టులో నాయకులు, కార్యకర్తలతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బండి సంజయ్ కుమార్‌ను శాలువాతో సన్మానించి ఘన స్వాగతం పలికారు.

వాయిస్ టుడే
జనగళం - మనకోసం
హైదరాబాద్
శనివారం 5 ఆగస్టు 2023

## త్రాగునీటి బోరు వేయించండి సార్ అంటూ.. వేడుకుంటున్న తెల్లపలుకు తండా గిరిజన ప్రజలు

అక్కన్నపేట, ఆగష్టు 04(వాయిస్ టుడే): తండాలలో ముఖ్యమైనది కావాల్సింది త్రాగునీరు. అదే త్రాగునీరు లేకుంటే అస్తవ్యస్తంగా ఉండే పరిస్థితి. ఎక్కడో శివారులో ఉండే వ్యవసాయ బావి నుండి బిందెడు నీళ్ళు పట్టుకుని వచ్చే పరిస్థితి మళ్ళీ మొదలైంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మిషన్ భగీరథ పథకం, తండాలలో నీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేయదలచిన బోర్లు కావచ్చు కొన్ని తండాలకు చేరడం లేదు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పరిధిలోని తెల్లపలుకు తండాకు బోరు మంజూరై మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు బోరు వేయించలేదు. పాలకులు రక్షిస్తారేమో అంటూ గ్రామవాసులు గతంలో వారీ వీరీ కాళ్లు పట్టుకొని త్రాగునీటి సమస్య ఎమ్మెల్యే సతీష్ కుమార్ దృష్టికి తీసుకుపోయి బోరు మంజూరు చేయించుకొని మూడు నెలలు గడుస్తున్న ఇంతవరకు ఉలుకు పలుకు లేదు. గ్రామ సర్పంచ్ భానోతు లక్ష్మి వీరన్న ను అడిగితే ఇంకా సమయం పడుతుంది అంటూ దాటేస్తున్నాడు. తండా ప్రజలు సమస్యను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్తే, పంచాయతీ కార్యదర్శి సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. నీకు సంబంధం లేదు, నేను చెప్పింది వింటే విను, లేకుంటే ఇక్కడి నుండి వేరే దగ్గరికి బదిలీ చేయించుకొని వేళ్ళు అంటూ పంచాయతీ కార్యదర్శిని సర్పంచ్ భర్త వీరన్న దబయించడం కోసమెరుపు. దీంతో సర్పంచ్ భర్త వీరన్న పెత్తనం ఏంటంటూ పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా తమ సమస్యను గుర్తించి స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ అధికారులతో మాట్లాడి తమ తండాలో త్రాగునీటి కోసం బోరును వేయించాలని తండా గిరిజన ప్రజలు కోరుతున్నారు. లేకుంటే తండా గిరిజన ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.

## చెత్తను రోడ్లపై వేసేవారిపై జరిమానా: డిప్యూటీ కమిషనర్



గోదావరిఖని, ఆగస్టు 4 (వాయిస్ టుడే): రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వర్ మార్కండేయ కాలనీ ఇంద్రనగర్ మెయిన్ రోడ్ ఆర్ఎస్ఎల్ రోడ్ అడ్డగుంటపల్లి రాజీవ్ రహదారి శారద నగర్ ఏరియాలో పర్యటించారు డివిజన్లో ప్రధాన రహదారుల పై సానిటేషన్ పరిశీలించడం జరిగింది ఈ పరిశీలన భాగంగా కార్మికులకు సూపర్వైజర్స్ కు సూచనలు చేశారు అంతేకాకుండా చెత్తను రోడ్లపై వేసేవారిపై తప్పకుండా జరిమానాలు విధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు సీజన్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు నిల్వ ఉన్న నీటి లో ఆయిల్ కానీ ఆయిల్ బాల్స్ వేయాలని మలాథిన్ స్ప్రే చేయాలని సూచించారు. ఈ పరిశీలనలో అడిషనల్ కమిషనర్ వెంట ఆడెపు శ్రీనివాస్ .సుగుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.




## గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ అసెంబ్లీ తీర్మానం చేయాలి

ముధోల్, ఆగస్ట్.4(వాయిస్ టుడే): గ్రామపంచాయతీ ఉద్యోగ,కార్మికుల వేతనాలు పెంచి, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని రాష్ట్ర సీపీఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ నిర్మల్ జిల్లా కార్యదర్శి జే రాజు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని డిమాండ్ చేశారు. ముధోల్ లోని సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికులకు మద్దతు తెలిపి మాట్లాడుతూ ప్రభుత్వ మొండి వైఖరి ని వెంటనే విడనాడి, తక్షణమే ఆర్టీసీ కార్మికుల మాదిరిగానే,గ్రామ పంచాయతీ ఉద్యోగ ,కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని,లేనిచో సఫాయి కార్మికుల కోపానికి బలి కావడం కావడం ఖాయమని ఆయన అన్నారు. నెల రోజుల నుండి సమ్మె చేస్తా ఉంటే, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కమిటీల పేరుతోనే కాలయాపన చేయడం తగదని ఆయన అన్నారు. ప్రభుత్వం 11వ పిఆర్సి ప్రకారం జీవో నెంబర్ 60లో పేర్కొన్న దాని విధంగా సఫారీ కార్మికులకు 15,600, కారోబార్ బిల్ కలెక్టర్ ట్రాక్టర్ ట్రాక్టర్ డ్రైవర్ ఎలక్ట్రిషన్లకు 19500 వేతనం ఇవ్వాలని జేఏసీ డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. దేశానికే ఆదర్శమంటున్న కెసిఆర్ సఫాయి కార్మికులు నెల రోజులుగా సమ్మె చేస్తుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని, సఫాయి కార్మికులకు పెట్టిన సెల్యూట్ రాష్ట్రంలో బూటకమేనా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 12,769 పంచాయతీల్లో 50వేల కుటుంబాల భవిష్యత్తుతో చెలగాటమాడటం ఎలా సరి అయిందని నిలదీశారు. వీ ఆర్ ఏ, ఆర్టీసీ కార్మికులను పర్మినెంట్ చేసినట్లుగా జీ పీ కార్మికులను పర్మినెంట్ ఎందుకు చేయడం లేదని చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.



## పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలి

### భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామారావు పాటిల్

ముధోల్, ఆగస్ట్.4(వాయిస్ టుడే): ప్రభుత్వం పంచాయతీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పవర్ రామారావు పటేల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ముధోల్ మండల కేంద్రంలో గత 30 రోజులుగా గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల నిరవధిక సమ్మెకు మద్దతు తెలిపారు. దీక్షలో కూర్చుని సంఘీభావం తెలపడం జరిగింది. ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు నెల నెల జీతాలు ఇవ్వలేని మొద్దు నిద్రలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని ఆరోపించారు. అంతేకాకుండా గ్రామపంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేసి వారికి నెల వారి జీతభత్యాలుగా రూ 20,000లు ఇవ్వాలని అన్నారు. పంచాయతీ కార్మికులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య భీమా వర్తించేలా మరియు ఏదైనా ప్రమాదం జరిగి కార్మికుడు చనిపోతే కుటుంబ సభ్యులకు 10 లక్షల నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్లు న్యాయమైనవని వీటిని అన్నింటిని సాధ్యమైనంత తొందరగా పరిష్కరించాలని లేనట్లయితే రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సామూహిక సహపంక్తి భోజనంలో కార్మికులతో కలిసి భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తాటివార్ రమేష్, సపటోళ్ల పోతన్న, ధర్మపురి శ్రీనివాస్, సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ చక్రధర్ పటేల్, బాలు, మహిపాల్ రెడ్డి, శివరాం, సాయి, గడ్డం అనిల్, గంగాప్రసాద్, జగదీష్, సాయినాథ్, మిద్దె సాయిలు, భాజపా నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆగస్టు 9, 10 తేదీల్లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మహాధర్నాలను జయప్రదం చేయండి

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



కరీంనగర్, ఆగష్టు 04(వాయిస్ టుడే )నరేంద్ర మోడీ నాయకత్వంలోని కార్పోరేట్ అనుకూల బిజెపి ప్రభుత్వం మందబలంతో బరిదేగించి ప్రజా కార్మిక వ్యతిరేక పాలన సాగిస్తున్నది. దీన్ని నిరసిస్తూ ఆగస్టు 9, 10 తేదీల్లో మహా ధర్నాలు చేపట్టాలని కార్మిక, కర్షక, వ్యవసాయ కార్మిక సంఘాలు రౌండ్ టేబుల్ సమావేశం ముకుంద లాల్ భవన్లో జరిగినది. ఈ సమావేశానికి ఆయా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు 9, 10 తేదీల్లో జరిగే మహాధర్నాలను జయప్రదం కై నిర్దిష్ట కార్యచరణ రూపొందించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ మాట్లాడుతూ పార్లమెంటులో మూడు రైతు వ్యతిరేక చట్టాలను నిరంకుశంగా రద్దుచేసి ఒక సంవత్సరం పాటు సాగిన కార్మిక కర్షక ప్రజల ఉద్యమంతో చట్టాలను ఉపసంహరించుకున్నది. అయినా 2017లో నరేంద్ర మోడీ పార్లమెంటులో ఇచ్చిన కనీస మద్దతు ద్వారా హామీని నేటికి అమలు కాలేదు. 2023- 24 కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ఆహార ఉత్పత్తులకు, సబ్సిడీలకు భారీగా కోతలు విధించింది. జిడిపిలో విద్యారంగానికి ఆరు శాతం వైద్య రంగానికి రెండు శాతం కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుంది. ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలపై ఉక్కు పాదం మోపింది. ప్రశ్నించే గొంతులను నొక్కడం జైల్లో పెట్టడం, పౌరుల ప్రాథమిక హక్కులను పాతరేస్తున్నది. ఉపాధి, నిరుద్యోగం, ఆకలి, ధరలు, అసమానతలు పెంచుతూ ఆరోగ్య రక్షణ లాంటి ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారు. ఈ నేపథ్యంలో 9 ఏళ్ల మోడీ ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట 9, 10 తేదీల్లో మహాధర్న చేపడుతామని,రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు.

రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి వర్ణ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని డిమాండ్ ను అంగీకరించడం లేదు. నిరుద్యోగం పెరిగిపోతున్న కనీసం ప్రభుత్వ సంస్థలు శాఖలో ఖాళీగా ఉన్న సుమారు 17 లక్షల ఉద్యోగాలు కూడా భర్తీ చేయడం లేదు. గత మూడేళ్లలో 100 మంది కార్పొరేట్ల సంపద 30 లక్షల కోట్లకు పెరిగినది. కేవలం 10 శాతంగా ఉన్న అత్యంత ధనవంతుల సంపద 70% గా ఉంటే మిగిలిన 90% ప్రజల సంపద కేవలం 30 విశాతం మాత్రమే అత్యంత పేదరికంలో ఉన్న 50 శాతం ప్రజల సంపదను కేవలం 6 శాతం మాత్రమే. దీనివల్ల గ్రామీణ వ్యవసాయ కార్మికులు ఉపాధి లేకుండా ఆకలి చావులకు బలవుతున్న పరిస్థితి ఉన్నది. ఎన్ఆర్ఈజీఏ పథకానికి కేంద్ర బడ్జెట్ నిధుల కేటాయింపు పెంచాలి. ఈ పథకాన్ని పట్టణాలకు విస్తరింప చేయాలని మహాపడావ్ చేపట్టినామని తెలియజేశారు.

## ఏఎన్ఎంల అసెంబ్లీ ముట్టడిని బగ్నం చేసిన పోలీసులు ఎక్కడికక్కడ ఏఎన్ఎంల అరెస్టులు



జగిత్యాల బ్యూరో (ఆగస్టు04,23)వాయిస్ టుడే:సెకండ్ ఏఎన్ఎం లను ఏలాంటి షరతులు లేకుండా సర్వీస్ లను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి ఏఎన్ఎం ల సంఘాలు పిలుపునిచ్చాయి. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ముట్టడిని బగ్నం చేయాలని తెలంగాణాలో అన్ని జిల్లాల్లో సెకండ్ ఏఎన్ఎమ్ లను హౌస్ అరెస్ట్ చేసిన పోలీసులు పోలీస్ స్టేషన్ లకు తరలి చారు.జగిత్యాల జిల్లానుండి అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్లకుండా కోరుట్లలో రెండవ ఏఎన్ఎం ల సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షురాలు గాండ్ల మధురిమ, బీరుపూర్, జగిత్యాల, వెల్గటూరు తదితర పోలీస్ స్టేషన్లో పలువురు ఏఎన్ఎం లను పోలీస్ స్టేషన్ లో ముందస్తు అరెస్టులు చేశారు.ఈ సందర్బంగా సంఘాల నేతలు మధురిమ, పడాల మమతలు మాట్లాడుతూ 16 సంవత్సరాల నుండి కాంట్రాక్టు ఉద్యోగులుగా పని చేస్తున్న పురుష హెల్త్ అసిస్టెంట్ లను ఏ రకంగా అయితే ఎగ్జామ్ లేకుండా రెగ్యులర్ చేశారో అదేవిధంగా మాతో పాటు హెల్త్ అసిస్టెంట్ (ఫిమేల్) నీ కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను, ఇబ్బందులను ఇప్పటికే చాలాసార్లు మంత్రులు హరీష్ రావు,కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత ,పలువురు ఎమ్మెల్యేలను కలిసి విన్నవించిన ఏఎన్ఎంల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే అన్న చందంగా ఉన్నాయని వారు వాపోయారు. తమ విన్నపాన్ని పట్టించుకోకపోవడంతో శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి సెకండ్ ఏఎన్ఎంలు పిలుపునిచ్చిన నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ఎక్కడికక్కడ కట్టడి చేస్తూ మమ్మల్ని అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని సంఘాల నేతలు గాండ్ల మధురిమ, పడాల మమతలు పేర్కొన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించి, రెగ్యులరైజ్ చేయాలని కోరారు.




## తనయుడి జ్ఞాపకార్థం స్కూల్‌లో తరగతి గది నిర్మాణానికి రూ. 8లక్షల విరాళం

కరీంనగర్ ఆగష్టు 04(వాయిస్ టుడే): రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి కమిటి బాధ్యులు, రెడ్‌క్రాస్ సోసైటి సభ్యులు, సరస్వతి శిశుమందిర్ అభివృద్ధి కమిటి కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి తనయుడు ఆదిత్య గత సంవత్సరం కర్నాటకలో జరిగిన రోడ్డు ప్రమాధంలో మరణించిన విషయం పాఠకులకు విధితమే, కాగా తనయుడి జ్ఞాపకార్థం తల్లిదండ్రులు కోల లావణ్య అన్నారెడ్డిలు గురువారం కరీంనగర్‌లోని శ్రీ సరస్వతి శిశుమందిర్‌లో నూతనంగా నిర్మిస్తున్న భవనంలో తరగతి గది నిర్మాణానికి రూ. 8లక్షలను విరాళంగా అందజేసారు. ఈ సందర్భంగా అన్నారెడ్డి మాట్లాడుతూ తమ కుమారుడు ఆదిత్య అకాల మరణం తమ జీవితాల్లో చీకట్లు నింపినప్పటికి పేద, మధ్య తరగతి కుటుంబాల పిల్లల జీవితాల్లో విద్యా వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఆదిత్య పేరున తరగతి గది నిర్మాణానికి ఈ విరాళం అందజేస్తున్నట్లు తెలిపారు. రూ. 8లక్షల చెక్‌ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజమౌళికి అన్నారెడ్డి అందించగా స్కూల్ అభివృద్ధి కమిటి అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, ఎలగందుల సత్యనారాయణ, పాక పావన కృష్ణ, డా. ఎలగందుల శ్రీనివాస్, స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గోన్నారు.

## బజార్హత్నూర్ మండలం దెగమాలో జైభీమ్ బోర్డుని కూలగొట్టిన నిందితులను వెంటనే శిక్షించాలి

### ఎస్ఐకి వినతి పత్రం సమర్పించిన అంబేద్కర్ సంఘం నాయకులు



అదిలాబాద్ బ్యూరో : అదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలంలోని దహేగావ్ గ్రామంలో బుధవారం రాత్రి నూతన కాలనీ యందు పెట్టినటువంటి జై భీం బోర్డుని కొందరు దుండగులు కూల్చివేయడం జరిగింది. ఇట్టి విషయంపై నేడు సోనాల మండలం అంబేద్కర్ సంఘం నాయకులు బజార్హత్నూర్ ఎస్సై కి ఫిర్యాదు చేసి వారిని వెంటనే శిక్షించాలని కోరడం జరిగింది. తదుపరి బజార్హత్నూర్ లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత శాంతిదూత బుద్ధుని యొక్క చిత్రపటాలు గల జై భీమ్ బోర్డుని కొందరు దుండగులుఉద్దేశపూర్వకంగానే కూలగొట్టడం జరిగిందని వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది దుండగులను వెంటనే అరెస్టు చేయ లేనట్లయితే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు బత్తుల రమేష్, అమృత రావు పాటిల్, భగత్ ప్రవీణ్, ఏరేకర్ రాహుల్, గడప ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ రథం వెంటనే ఏర్పాటు చేయాలి

### బి ఎస్ పి పార్టీ డిమాండ్




పెద్దపల్లి జిల్లా: ఆగస్టు4 (వాయిస్ టుడే) అంతర్గాం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బీఎస్పీ పార్టీ అంతర్గాం మండల అధ్యక్షులు చిలుక రాంమూర్తి ఆధ్వర్యంలో అంతర్గాం మండల ఎం.పీ.డీ.ఓ బూక్యా యాదగిరి నాయక్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ " రామగుండం నియోజకవర్గంలో అంతర్గాం మండలంలో స్వర్గస్తులైతే వారిని శ్మశాన వాటిక వరకు తీసుకెళ్లడానికి మూడు వైకుంఠ రథాలు ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసినారని, కానీ అంతర్గాం మండలం లో ఎవరైనా స్వర్గస్తులైన వారిని శ్మశాన వాటిక వరకు తీసుకువెళ్లడానికి ప్రజలు తీవ్ర పడుతున్నారు. ఈ విషయంపై ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదని, ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా అంతిమయాత్ర కొరకు ఒక వైకుంఠ రథాన్ని ఏర్పాటు చేయాలని" అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ అంతర్గాం మండల అధ్యక్షులు చిలుక రాంమూర్తి, నాయకులు కాంపెల్లి శంకర్, రావుల సాగర్, గద్దల ఎల్లయ్య, కాసర్ల మల్లయ్య, ఉప్పులేటి మల్లేష్, కాంపెల్లి ఆనంద్, కొండపాక కరుణాకర్, ఉప్పులేటి హనుమంతు, లావుడ్య చందునాయక్, కొల్లూరు హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివారం మందు, మాంసాధులను ముట్టకూడదు

### డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి

### అంబరిషోపాఖ్యానం వింటే ఏకాదశవ్రత ఫలితం

### ఆదిత్యహృదయ స్తోత్రం ప్రతి ఒక్కరు పఠించాలి

### సూర్య, చంద్రులను పూజిస్తే ఇబ్బందులుండవు





జగిత్యాల జిల్లా బ్యూరో, ఆగస్టు04, (వాయిస్ టుడే): భాగవత సప్తాహంలోని అంబరిషోపాఖ్యానం ఎవరైతే వింటారో వారికి ఏకాదశవ్రత ఫలితం లభిస్తుందని శృంగేరి శారదాపీఠం ఆస్థాన పౌరాణికులు, డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ప్రవచించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాసవి గార్డెన్లో నడుస్తున్న భాగవత సప్తాహం భక్తులను ఎంతగానో ఆకట్టుకుంటుంది.పూటురి అశోక్ బాబు, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో భాగవత సప్తాహం శుక్రవారం ఐదవ రోజుకు చేరుకోగా గజేంద్రమోక్షం, వామన చరిత్ర, మత్స్య అవతారం, మత్స్య పురాణం, అంబరీష మహర్షి చరిత్ర ఘట్టాలను సంతోష్ కుమార్ శాస్త్రి భక్తుల కళ్ళకు కట్టినట్టు వివరించారు.సాయంత్రం వేళలో హనుమాన్ చాలీషా పారాయణం చేసి శ్రీకృష్ణ జననం సందర్భంగా మహిళలు కోలాటాలు ఆడారు.జగిత్యాల జిల్లా పరిషత్ చైర్పర్సన్ దావ వసంత కార్యక్రమంలో పాల్గొనగా బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి ఆశీర్వాదం చేశారు.అలాగే జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, కళాశ్రీ అధినేత గుండేటి రాజు లను సంతోష్ కుమార్ శాస్త్రి సన్మానించి భాగవత గ్రంధాలను అందించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా డాక్టర్ సంతోష్ కుమార్ శాస్త్రి అభిబాషణ చేస్తూ సూర్యవంశంలో ఉద్భవించినవాడే అంభరీషుడని, అంబరిశుని గూర్చి తెలుసుకోవడం వల్ల మంచి ఫలితం ఉంటుందన్నారు. ఆదిత్యహృదయ స్తోత్రాన్ని ప్రతి ఒక్కరు పఠించాలని సూచించారు.

సూర్యుడు ఆత్మకారకుడని, చంద్రుడు మనోకారకుడని చెబుతూ సూర్య, చంద్రులను పూజిస్తే భవిష్యత్తులో ఇబ్బందులుండవని సూర్యాష్టకంలో చెప్పారని, శాస్త్రంలో చెప్పిందే మేము చెబుతున్నామని వివరించారు.ఆదివారం స్త్రీ,మధు, మాంసాధులను ముట్టకూడదని,క్షవరం చేయించుకోరాధని, ఆదివారం అందరూ పవిత్రంగా ఉండి దైవరాధాన చేయాలని బ్రహ్మశ్రీ సూచించారు. వ్యాస, గురుపౌర్ణమికి సాయిబాబాకు ఏలాంటి సంబంధంలేదని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో చెట్ల చంద్రశేఖర్, కొత్త మోహన్, పల్లెర్ల కిషన్, సత్యనారాయణ, మధుశర్మ, కోటగిరి రమేష్, సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, బొల్లం చంద్రప్రకాష్ ,రేవతి, వంశీకృష్ణ, స్పందన, రేణిగుంట ఉమాశంకర్, సృజన, రాచకొండ సుధాకర్, సత్యవతి, ఆమెటి భూమయ్య ,గౌరీ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ పంచాయతీరాజ్ శాఖలోని కారుణ్య నియామకాలను వెంటనే భర్తీ చేయండి

**ఒక్క కరీంనగర్ లోనే 61 కారుణ్య ఖాళీలు ఉన్న జిల్లా మంత్రి గంగులకి కనపడదు**

**ఎన్నికల లోపే కారుణ్య నియమాలు చేపట్టకపోతే నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తాం**

**బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి హెచ్చరిక.**



కరీంనగర్ ఆగష్టు 04(వాయిస్ టుడే): ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే కొత్తగా నియామకాలు చేపట్టి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ఎన్నో ఆశలతో తెలంగాణ రాష్ట్రం కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కొత్త నియామకాలు చేపట్టకపోగా న్యాయ బద్ధంగా రావాల్సిన కారుణ్య నియామకాలను కూడా భర్తీ చేయకపోవడం కెసిఆర్ నాయకత్వంలోని బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం అహంకారం, ఒంటెద్దు పోకడలకు నిదర్శనమని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి ఘాటుగా విమర్శించారు. వివిధ కారణాలతో మృతి చెందిన ప్రభుత్వ ఉద్యోగులలోని కుటుంబాలలో ఒకరికి రావాల్సిన ఉద్యోగాలు జిల్లా పరిషత్ పంచాయతీరాజ్ శాఖలో 2014 సంవత్సరం నుండి కారుణ్య నియామకాలను భర్తీ చేయకుండా బీ.ఆర్.ఎస్ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నదని, ఈ ప్రధాన సమస్యను అసెంబ్లీ సమావేశాల్లో లేవనెత్తి చర్చించాలని, ప్రభుత్వం ఆ సమస్య పరిష్కారం దిశగా అడుగులు వేసే విధంగా సమాధానం వచ్చే వరకు పోరాడాలని బీజేపీ ఎమ్మెల్యే ఎం. రఘునందన్ రావుకు బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి నేతృత్వంలో హైదరాబాద్లో కలిసి కారుణ్య నియామకాల కోసం వేచి చూస్తున్న బాధితుల పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్బంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జీ.ఓ.ఎం.ఎస్ నం: 79 క్రింద 1266 పోస్టులు మంజూరు చేసి అందులో పంచాయతీరాజ్ శాఖ వర్తించదని జిల్లా పరిషత్ అధికారులు, రాష్ట్ర మంత్రులు, ప్లానింగ్ కమీషన్ బోర్డు ఛైర్మెన్, కలెక్టర్లు నిర్లక్ష్య సమాధానం చెప్పడంతో బాధితులు మానసికంగా క్రుంగిపోతూ, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతూ కొంతమంది ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సూపర్ న్యూమరరీ విధానం ద్వారా ఖాళీగా ఉన్న ఆఫీస్ సబార్డినేట్ పోస్టులను, జూనియర్ అసిస్టెంట్ పోస్టులను మంజూరు చేసి కారుణ్య నియామకాల కోసం అనేక ఏళ్లుగా వేచి చూస్తున్న బాధితులకు న్యాయం చేయాలని, బాధితులు ఆర్థిక సమస్యలతో ఇబ్బందులకు గురవుతూ కుటుంబ పోషణ భారంగా మారిందని, పిల్లలకు చదువులు చదివించలేక నరకయాతన అనుభవిస్తున్నారని బేతి మహేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ఈ కారుణ్య నియామకాలు చేపట్టకుండా వీరి స్థానాల్లో వీ.ఆర్.ఓ, వీ.ఆర్.ఏ లను జిల్లా పరిషత్ లోకల్ బాడీస్ పరిధిలోకి తీసుకువచ్చి వాళ్లకు జిల్లా పరిషత్ లోని నెలకొని ఉన్న ఖాళీలలో సర్దుబాటు చేస్తూ కారుణ్య నియామకాల బాధితులకు తీవ్ర అన్యాయం ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నదని మహేందర్ రెడ్డి ఆరోపించారు. ఇక జిల్లా మంత్రి గంగుల కమలాకర్ కు తన వ్యాపారం మీద, అభివృద్ధి ముసుగులో దండుకుంటున్న తన కమీషన్ల మీదనే శ్రద్ధ చూపుతూ కరీంనగర్ లోని జిల్లా పరిషత్ పంచాయతీరాజ్ శాఖలో ఉన్న 61 కారుణ్య నియమాల ఖాళీల పట్ల శ్రద్ధ చూపకపోవడం అయన అవివేకానికి నిదర్శనమని బేతి మహేందర్ రెడ్డి దుయ్యాబట్టారు. ఇప్పటికైనా రానున్న ఎన్నికల లోపు ఈ పంచాయతీరాజ్ శాఖలో భర్తీ చేయాల్సిన కారుణ్య నియామకాలను తక్షణమే భర్తీ చేసి బాధితులకు తగిన న్యాయం చేయాలని, లేనిపక్షంలో మీకు ఎన్నికల్లో డిపాజిట్ లు రాకుండా మీ పతనానికి మీరే దారులు వెతుకున్నవారు అవుతారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ, అలాగే బీజేపీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయించి బాధితులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## బీడీ కార్మికులందరికీ జీవనభృతి వెంటనే ఇవ్వాలి

**9వ తేది గంభీరావుపేట ఎం ఆర్ ఓ కార్యాలయము ముందు పెద్ద ఎత్తున ధర్నా**



గంభీరావుపేట ఆగస్టు 04 (వాయిస్ టుడే ప్రతినిధి): గంభీరావుపేట మండల కేంద్రం లో తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్. సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షులు కావేటి సత్యం అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోర అజయ్ మాట్లాడుతూ 2019 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా నిజామాబాద్ బహిరంగ సభలో స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్ బీడీ కార్మికులు అందరికీ టేకేదారులతో సహాందరికి జీవన భృతి ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఐదు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు బీడీ కార్మికుల కట్ ఆఫ్ తేదీని ఎత్తివేయకుండా కాలయాపన చేయడం జరిగిందని టేకేదారులకు కూడా జీవన భృతి అందిస్తామని చెప్పడం జరిగిందని అందుకు తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు స్వాగతిస్తుందని కానీ బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న అందరికీ ఇలాంటి షరతులు లేకుండా ఇవ్వాలని కోరుతూ ఆగస్టు 9వ తేదీ బుధవారం రోజున గంభీరావుపేట మండల ఎమ్మార్వో కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించడం జరుగుతుందని కావున గంభీరావుపేట మండలంలోని బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న టేకేదారులు ప్యాకింగ్ కార్మికులు బట్టీ కార్మికులు బీడీ లు చుట్టే కార్మికులు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో తెలంగాణ బీడీ అండ్ సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు గౌరవ అధ్యక్షులు ముషం రమేష్ సూరం పద్మ దాసరి రూప బెజుగం సురేష్ మహ్మద్ షాదుల్, అక్కల అంజగౌడ్, మోకెనపల్లి ప్రశాంత్, జాలిగాం నర్సయ్య, ,బిక్షపతి సత్యనారాయణ పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పైన శిక్షణ..!

**మాజీ ఎమ్మెల్యే సోమారం సత్యనారాయణ**



గోదావరిఖని, ఆగస్టు 4 (వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ రామగుండం నియోజకవర్గంలో మండల నాయకులకు, శక్తి కేంద్రం ఇంచార్జ్ లకు,సోషల్ మీడియా కన్వీనర్లకు, బూత్ అధ్యక్షులకు మరియు బూత్ వాట్సప్ ప్రముఖులకు, సోమారపు సత్యనారాయణ మాజీ ఎమ్మెల్యే అధ్యక్షతన సోషల్ మీడియా పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సోమారపు సత్యనారాయణ గారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీ చేసినటువంటి అభివృద్ధి మరియు వివిధ సంక్షేమ పథకాలను ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్, వాట్సాప్, ద్వారా ప్రజలందరికీ తెలియపరచాలని తద్వారా కేంద్ర ప్రభుత్వం చేసినటువంటిఅభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఓటర్ కూడా తెలుస్తాయని అందుకని ప్రతి ఒక్కరికి కూడా సోషల్ మీడియాపై అవగాహన ఉండాలని దానికోసమని ప్రత్యేకంగా రామగుండం నియోజకవర్గంలో సోషల్ మీడియా కోసం ప్రత్యేక శిక్ష తరగతులు నిర్వహించడం జరిగిందని భారతీయ జనతా పార్టీపార్టీ నుంచి ప్రత్యేక శిక్షకులుగా రాహుల్, మహేందర్ రెడ్డి పాల్గొని కార్యకర్తలకు సోషల్ మీడియా ద్వారా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ పాలన గురించి ప్రజలకు తెలియాలని కోరారు.




## కుటుంబం యొక్క స్వశక్తికరణలో మహిళల యొక్క పాత్ర చాలా కీలకం

గంభీరావుపేట ఆగస్టు 04 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం వారి మహిళా విభాగం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన ఉమెన్స్ ఎంపవర్మెంట్ (మహిళా సాధికారత) కార్యక్రమానికి సంబంధించినటువంటి ర్యాలీ హైదరాబాద్ నుండి ప్రారంభమై నేడు సిరిసిల్ల కు రావడం జరిగింది. సిరిసిల్ల, హైదరాబాద్ నుండి వచ్చిన బ్రహ్మ కుమారీస్ మహిళా విభాగం వారిలో లక్ష్మి బహెన్ , మీనాక్షి బహెన్ , శ్రీలత బహెన్ , సుప్రియ బహెన్ , రష్మిక బహెన్ , రూప బహెన్ , దుర్గా బహెన్ , భారతి బహెన్ స్థానిక సెంటర్ సుకన్య బహెన్ ఉన్నారు. హైదరాబాద్ నుండి విచ్చేసి బ్రహ్మ కుమారీస్ మహిళా విభాగం సభ్యులు లక్ష్మి బహెన్ మాట్లాడుతూ వుమెన్ ఎంపర్మెంట్ ఫ్యామిలీ అనే విషయం పైన రాష్ట్ర వ్యాప్తంగా క్యాంపెనింగ్ చేపట్టడం జరుగుతుందని. కుటుంబం యొక్క స్వశక్తీకరణ లో మహిళల యొక్క పాత్ర చాలా కీలకమైనది. మహిళల యొక్క పురోగభివృద్ధి తో కుటుంబం సస్యశ్యామలంగా ఉంటుందని అలాగే కుటుంబ అభివృద్ధి జరుగుతుందని కుటుంబ వ్యవస్థకి మహిళల యొక్క పాత్ర ప్రత్యక్షంగా కానివ్వండి పరోక్షంగా కానివ్వండి ఉన్నతమైనటువంటి స్థానంలో ఉంటుంది కాబట్టి మహిళా స్వశక్తీకరణ తో కుటుంబ స్వశక్తీకరణ చేయాలి అనే ఉద్దేశ్యంతో, మరియు ముఖ్యంగా మానవ విలువలు, జీవితంలో కావాల్సినటువంటి మూలాలు ఎలా పెంపొందించుకోవాలో తెలుసుకోవడానికి ఇట్టి కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇట్టి కార్యక్రమాలు సెప్టెంబర్ 16 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టడం జరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సెంటర్ బ్రహ్మ కుమారీస్ మరియు నిర్వాహకులు పాల్గోన్నారు.

## పట్టించుకోని అధికారులు నాణ్యత లేని పనులు నిర్మించి..

**ప్రజాధనం దుర్వినియోగం పై అధికారుల నిర్లక్ష్యం**




ఉమ్మడి అదిలాబాద్ బ్యూరో: నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎల్లపల్లి గ్రామ శివారులో హైవే 44 రహదారి పక్కనే మసీన్ భగీరథ పైప్ లైన్ పనులు గత సంవత్సరం చేపట్టారు. ఈ భగీరథ పైప్లైన్ ద్వారా మంచి నీరు సౌకర్యం మాడేగాం మీదుగా వస్తున్న నీటి సప్లై పైప్లైన్ పగిలి రాత్రంతా వృధాగా పొంగి ప్రవాగిస్తున్న నీటిని గమనించి ఒక లైన్మెన్ అధికారులకు సమాచారం ఇవ్వగా 11 గంటల సమయంలో రిపేర్ పనులు ప్రారంభించారు. ఇటువంటి సంఘటనలు జిల్లాలోని అనేక మార్గాల్లో చోటు చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. మెషిన్ భగీరథ అధికారులు ఇష్టనుసారంగా పనులు నిర్మించుకొని ప్రజాధనాన్ని దుర్వినియోగం అవుతున్న గాని అధికారులు ఎందుకని నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఒకపక్క ప్రభుత్వం ప్రతి నీటి చుక్కను వృధా పోనివ్వకుండా నీటి చర్యలు చేపట్టాలని చెబుతున్న మషిన్ భగీరథ అధికారులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు.

# సింగరేణి 240 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు!

**సింగరేణి విద్యుత్ సమీక్ష సమావేశంలో సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. శ్రీధర్ ఆదేశం**



పెద్దపల్లి జిల్లా: ఆగస్టు 4 (వాయిస్ టుడే) గోదావరిఖని. సింగరేణి భవన్, సోలార్ విద్యుత్తు ఉత్పాదన రంగంలో విజయవంతంగా ముందుకు పోతున్న సింగరేణి సంస్థ రెండవ దశలో 240 మెగావాట్ల సామర్థ్యంతో ఎనిమిది ఏరియాల్లో ప్లాంట్లు నెలకొల్పడానికి రంగం సిద్ధం చేస్తోంది. సింగరేణి వ్యాప్తంగా 8 ఏరియాల్లో చేపట్టనున్న సోలార్ ప్లాంట్లకు సంబంధించిన విధివిధానాలను ఖరారు చేసి వచ్చే నెలలో టెండర్లు పిలవాలని అక్టోబర్ నెల నుండి నిర్మాణాలు ప్రారంభించాలని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. శ్రీధర్ సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో శుక్రవారం నాడు నిర్వహించిన విద్యుత్ సమీక్ష సమావేశంలో ఆయన రెండవ దశ సోలార్ ప్లాంట్ల నిర్మాణంపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి దశ 300 మెగావాట్ల ప్లాంట్లలో ఇంకా మిగిలిన 76 మెగావాట్ల సామర్థ్యం గల ప్లాంట్లను అక్టోబర్ కల్లా పూర్తి చేయాలని ఆదేశిస్తూ రెండవ దశలో చేపట్టనున్న 240 మెగావాట్ల ప్లాంట్లను వచ్చే ఏడాది అక్టోబర్ కల్లా నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించుకోవాలన్నారు. తద్వారా మొత్తం 540 మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పాదనతో కంపెనీని నెట్ జీరో కార్బన్ ఎమిషన్ కంపెనీగా నిలపడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సమావేశంలో డైరెక్టర్ డి.సత్యనారాయణ రావు తో పాటు, చీఫ్ టెక్నికల్ కన్సల్టెంట్ సంజయ్ కుమార్ సుర్, థర్మల్ విద్యుత్ కేంద్రం జనరల్ మేనేజర్ బిసివి రెడ్డి, చీఫ్ ఓ అండ్ ఎం జె.ఎన్. సింగ్, జీఎం సోలార్ జానకిరామ్, చీఫ్ ఆఫ్ పవర్ విశ్వనాథరాజు, జీఎం సివిల్ సూర్య నారాయణ, ఏజీఎం సివిల్ కేఎస్ఎన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## కిడ్స్ స్టూడియో హుస్నాబాద్‌లో ఏర్పాటు కావడం హర్షనీయం

**హుస్నాబాద్ మున్సిపల్ ఛైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న**

సైదాపూర్ (వాయిస్టుడే): హుస్నాబాద్ లాంటి పట్టణంలో కిడ్స్ స్టూడియోను ఏర్పాటు చేయడమనేది ఎంతో హర్షనీయమని మున్సిపల్ ఛైర్ పర్సన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. శుక్రవారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలోని వరంగల్ రోడ్ లో ఏస్ (S) కిడ్స్ స్టూడియోను వారు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్ పర్సన్ మాట్లాడుతూ వరంగల్, కరీంనగర్ తదితర పట్టణాలకే పరిమితమైన ఇలాంటి స్టూడియోలు హుస్నాబాద్‌లో అందుబాటులోకి తెచ్చిన యజమానులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. చిన్నారుల తల్లిదండ్రులు వారి పిల్లల ఆనందం కోసం ఫోటోషూట్ కోసం ఈ స్టూడియో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. హుస్నాబాద్ లాంటి పట్టణంలో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి ఈ స్టూడియోను ఏర్పాటు చేసిన యజమానులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. హుస్నాబాద్ లో ఏర్పాటు చేసిన కిడ్స్ స్టూడియోను చిన్నారుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి ,స్టూడియో యజమాని సైదాపూర్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు చందా శ్రీనివాస్, సర్పంచులు కాయిత రాములు, బత్తుల కొమురయ్య , యుగేందర్ రెడ్డి,సింగల్ విండో డైరెక్టర్ పందిళ్ళ రాజు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలు భర్తీ చేయండి

**టీజేఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు వినోద్ కుమార్**



నిర్మల్ జిల్లా.ముధోల్ నియోజక వర్గం.ఆగస్ట్.4(వాయిస్ టుడే) ప్రభుత్వ శాఖల్లోని అన్ని ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేయాలని టీజేఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ వినోద్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం బాసరలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో, హాస్టళల్లో విద్యార్థి సంఘాల నాయకులకు, పత్రిక విలేకరులకూ రానివ్వద్దని ఆదేశాలిచ్చే అర్హత ప్రభుత్వానికి, అలాగే స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కు లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో, హాస్టళల్లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతూన్న విద్యార్థి సంఘాలు, మీడియా, పత్రికలపై నిషేధ%శీ% లాంటి ఉత్తర్వులు జారీ చేయడం సరికాదని, దానిని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్కూళ్లు, ప్రభుత్వ హాస్టళ్లలలో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న రూ.5000 వేల కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఇంటర్ కాలేజీలలో మద్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని పేర్కొన్నారు. 2018 ఎన్నికల సందర్బంగా ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు నాలుగు ఏళ్ల నుండి రూ.3016 రూపాయల నిరుద్యోగ భృతి చెల్లించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ యూనివర్శిటీలలో ఖాళీగా ఉన్న అధ్యాపక, అధ్యాపకేతార పోస్టులను భర్తీ చెయ్యాలని కోరారు. లేనియెడల ఆందోళన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విజేఎస్ రాష్ట్ర కార్యదర్శి తులసి రామ్, నాయకులు సతీష్, మీనాజ్, రాజు, తదితరులు, పాల్గొన్నారు.

## కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని

**ఏఐటియూసి జిల్లా కౌన్సిల్ సభ్యుల సమావేశం**




అదిలాబాద్ : నిర్మల్ జిల్లా కేంద్రంలోని సిపిఐ జిల్లా కార్యలయం లో కామ్రేడ్. యస్. యన్. రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి కా. యస్. విలాస్ ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కా. యస్. విలాస్ మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు అగస్టు 9 వ తేదీన మహపడావ్ కలెక్టర్ కార్యలయం ముందు నిర్వహించబడును దానికి అన్ని కేంద్ర కార్మిక సంఘాల ఉద్యోగులు పాల్గొని విజయవంతం చేయగలరని అన్నారు. ఆగష్టు 10 వ తేదీన మండల కేంద్రాలలో మహపడావ్ విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు మానుకోవాలని, 04 కోడ్లు వెంటనే రద్దు చేయాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవెటికరణ ను ఆపాలని అన్నారు. నిర్మల్ లో టెక్సటాయిల్ మిల్లు స్థాపించాలని అన్నారు. స్కీమ్ వర్కర్స్ అంగన్వాడీ, మధ్యకు భోజన కార్మికులను, ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. మున్సిపల్, ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అన్నారు. కా. కే. శ్రినివాసచారి ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఏఐటియూసి జిల్లా లో బలమైన ఉద్యమాలు పోరాటాలు చేస్తున్నదని, ఆగష్టు 9 న మహపడావ్ విజయవంతం చేయగలరని కోరుచున్నాము. అదేవిధంగా 10 వ తేదీన మండల కార్యలయం ముందు మహపడావ్ జరపాలని అన్నారు. 1 ఆగష్టు నుండి 8 ఆగష్టు వరకు మండల సదస్సులు నిర్వహించాలని అన్నారు. మహపడావ్ గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు కా. భూక్య రమేష్, కా. పద్మ కుమారి,, జాదవ్ శంకర్, శశికళ, రాణి లు పాల్గొన్నారు.

## ఎఫ్ సి ఐ గిడ్డంగులను సందర్శించిన విద్యార్థులు

జమ్మికుంట : జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు స్థానిక భారత ఆహార సంస్థ గిడ్డంగులను సందర్శించారు. ఈ సందర్బంగా డిపో మేనేజర్ కుల్లాయప్ప నాయక్ మాట్లాడుతూ అహర కొరత రాకుండా ఉండటానికి ఆహార భద్రత కోసం ఎఫ్ సి ఐ గిడ్డంగులను నిర్మించడం జరిగిందని తెలిపారు. ఈ గిడ్డంగులు కేంద్ర ప్రభుత్వ అధీనంలో వుంటాయని చెప్పారు. గిడ్డంగులలో బియ్యం నిలువ వాటి సరఫరా తదితర అంశాలను విద్యార్థులకు విపులంగా వివరించారు. ఈ కార్యక్రమములో ఎఫ్ సి ఐ డిపో మేనేజర్ కుళ్ళయప్ప,క్వాలిటీ మేనేజర్ ప్రకాష్, ఇతర మేనేజర్లు శ్రీధర్,వెంకటనారాయణ, ఆనంద్,సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సదానందం, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# సుప్రీంకోర్టులో రాహుల్ గాంధీ తీర్పుపై హర్షం వ్యక్తం చేసిన రాగిడి లక్ష్మారెడ్డి



ఉప్పల్, జులై 04 (వాయిస్ టుడే ): ఉప్పల్ నియోజక వర్గంలో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు రామంతపూర్ లో రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలేరు కాలేరు జె నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి హాజరైనారు.మోదీ ఇంటి పేరు' కేసు విషయంలో సుప్రీంకోర్టులో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించడంతో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇంటిపేరు వ్యవహారంలో అనర్హత వేటుకు గురైన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ మాజీ అధినేత, వాయనాడ్ లోక్‌సభ సభ్యుడు రాహుల్ గాంధీకి.. దేశ అత్యున్నత న్యాయస్థానంలో ఊరట లభించింది. ఈ వ్యవహారంలో గుజరాత్ న్యాయస్థానం గతంలో జారీ చేసిన ఉత్తర్వులపై మధ్యంతర స్టేను విధించింది.ఈ కేసు తీర్పు పెండింగ్‌లో ఉన్నందున దోషిగా నిర్ధారించే వరకు రాహుల్ గాంధీపై జారీ చేసిన క్రిమినల్ పరువునష్టం దావా ఉత్తర్వులను నిలిపివేయనున్నట్లు సుప్రీంకోర్టు ఆదేశించింది. గాను హర్షం వ్యక్తం చేస్తూ ఇది మోడీ ప్రభుత్వానికి పెద్ద చెంపపెట్టు అని రాగిడి లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మైనారిటీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, మల్కాజ్గిరి జిల్లా మైనార్టీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ ఆశు, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఎయిమ్స్ చైర్మన్ షబ్బీర్ అలీ, శ్యాం కుమార్, మురళీకృష్ణ ముదిరాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి సాల్మన్ బాబు, మాలు నాయక్, హీరోలాల్ నాయక్, మల్లేష్ యాదవ్, గొల్లూరి ప్రభాకర్, గ్యర కిరణ్, రాము నాయక్, షేక్ షబ్బీర్, వాసు నాయక్, కళ్యాణ్, శివ, కిషోర్, సుమన్, రవీందర్, లక్ష్మణ్, వంశీ, ప్రకాష్, ఉప్పల్ నియోజకవర్గం బి బ్లాక్ మైనారిటీస్ వైస్ చైర్మన్ జైరుద్దీన్, ఉప్పల్ డివిజన్ మైనారిటీస్ చైర్మన్ గజ్జల రాజు, సన్నీ గౌడ్ పవన్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## చట్టానికి లోబడి ఆస్పత్రులు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్ గోపి

కరీంనగర్ ఆగష్టు 04(వాయిస్ టుడే): జిల్లాలో నిర్వహిస్తున్న ప్రయివేటు ఆస్పత్రులన్ని చట్టానికి లోబడి నిబంధనాలను పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.గోపి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలోని ప్రయివేటు ఆస్పత్రులన్ని హాస్పిటల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ లో సూచించిన మేరకు అన్ని నిబంధనలు పాటించాలని, ఫైర్ సేఫ్టీ నిబంధన లను, ఫైర్ నిబంధనలు, హస్పిటల్ ద్వారా వెలువడే బయో మెడికల్ వెస్టేజి సూచించిన మేరకు జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీ సుబ్బారాయుడు, ఎసి ఎల్ బి ప్రఫుల్ దేశాయ్, జిల్లా వైద్యాధికారి లలితాదేవి, జిల్లా అగ్నిమాపక అధికారి వెంకన్న, ఐఎంఏ సెక్రటరి రాం కిషన్, ఇతర డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన గ్రామంలో వైద్య శిబిరం



అశ్వాపురం, ఆగస్టు 4: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కుమ్మరిగూడెం గ్రామపంచాయతీ రాంనగర్ గిరిజన గ్రామంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరుతూ పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ కే రాజమ్మ, పిహెచ్ సి సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నగరం చాలా గొప్పగా అభివృద్ధి చెందింది

### మేయర్ సునీల్ రావు



కరీంనగర్ ఆగష్టు 04(వాయిస్ టుడే )వివిధ రకాల గ్రాంట్ల నిధులతో పెద్దఎత్తున చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో కరీంనగర్ నగరం చాలా గొప్పగా అభివృద్ధి చెందిందని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కరీంనగర్ అభివృద్ధిలో భాగంగా శుక్రవారం 55వ డివిజన్ మంకమ్మతోటలో మేయర్ యాదగిరి సునీల్ రావు, కమిషనర్ సేవా ఇస్లావత్ పర్యటించారు. నగరపాలక సంస్థకు చెందిన 20 లక్షల నిధులతో స్థానిక కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్ తో కలిసి ఎస్ డబ్లుజీ డ్రయినేజీ, ప్యాచ్ వర్క్ పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంబించారు. ఈ సంధర్బంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ..నగరపాలక సంస్థకు చెందిన వివిధ గ్రాంట్ల నిధులతో, స్మార్ట్ సిటీ నిధులతో కరీంనగర్ నగరం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని స్పష్టం చేశారు. కరీంనగర్ నగర వ్యాప్తంగా 132 కోట్ల నిధులతో టెండర్లు పిలిచిన పనులు ప్రారంభం చేస్తామని తెలిపారు. నగర ప్రజలకు ఎక్కడ అసౌకర్యం కలగకుండా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ చేపట్టి నగరాన్ని గొప్ప నగరంగా మార్చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పెద్దపల్లి రవీంధర్, మల్లిఖార్జున్ రాజేందర్, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ అధికారులు, ఏఈ నిఖిత, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## ఆడిషనల్ కలెక్టర్ ను కలిసిన ఎన్ జీఓ జిల్లా అధ్య క్షుడు



కరీంనగర్ ఆగష్టు 04(వాయిస్ టుడే )కరీంనగర్ జిల్లాకు బదిలీపై వచ్చిన అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) ప్రఫుల్ దేశాయి ని శుక్రవారం తెలంగాణా ఎన్ జీ ఓ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి అధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ..ఉద్యోగుల సమస్యలు నా దృష్టికి తీసుకవస్తే పరిష్కారం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగెం లక్ష్మన్ రావు, రాజ్ మనోహర్ గౌడ్, నగేష్ గౌడ్, మనిమిత్ సర్దార్ హర్మిందర్ సింగ్, రాజేష్, భరద్వాజ ప్రణీత్, వసంత్, రాజయ్య గౌడ్ పాల్గొన్నారు.




## తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన మీసేవ ఆన్లైన్ నిర్వాహకులు

కొడిమ్యాల, (వాయిస్ టుడే): మండల రెవిన్యూ కార్యాలయం లో నూతంగా తహసీల్దార్ బాధ్యతలు స్వీకరించిన నరేష్ ను కొడిమ్యాల మండల మీ సేవ నిర్వాహకులు మర్యాద పూర్వకంగా కలిసి తహసీల్దార్ నరేషకు పులగ్గుచం అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నరేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా సూచనల మేరకు ప్రభుత్వ ఆదేశానుసారం బోయినపెల్లి మండలం నుండి కొడిమ్యాల మండలానికి బదిలీ కావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండల మీ సేవ నిర్వాహకులు గరిగంటి మల్లేశం, తాటి శ్రీనివాస్, తాటి అశోక్, నజీర్, చెల్పూరి గణేష్, బాబు, ఆర్ఐ రవి, నవీన్ లు పాల్గొన్నారు.




## వరద కాలువను నిర్మించి పంట పొలాలను కాపాడాలి

### తమ్మర బొజ్జ గూడెం తండా గ్రామాల రైతులు

కోదాడ ,ఆగస్టు4 (వాయిస్ టుడే ప్రతినిధి): కోదాడ నుంచి ఖమ్మం వరకు నూతనంగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డులో నైజాం కాలం నాటి నుండి రోడ్డు ప్రక్కన ఉన్న వరద కాలువను పూర్తిగా పూడ్చివేయటం వలన రైతులందరూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తమ్మర, బొజ్జగూడెం తండ గ్రామాల రైతులు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డికి వినతిపత్రం అందజేశారు.పై పొలాల నుండి వచ్చు సాగర్ నీరు, అధిక వర్షాలతో వచ్చే వర్షపు నీటితో దిగువన ఉన్న పంట పొలాలు పూర్తిగా నీటిలో మునిగిపోతున్నాయని తెలిపారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు సుమారు 150 ఎకరాల్లో వేసిన వరి నాటు వరదకు కొట్టుకుపోయి 10 లక్షల రూపాయల వరకు రైతులకు తీవ్ర నష్టం వాటిలిందన్నారు.తక్షణమే వరద కాలువను నిర్మించే విధంగా కాంట్రాక్టర్ కు ఆదేశాలిచ్చి తమకు శాశ్వత పరిష్కారం చూపి న్యాయం చేయాలని వినపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బోల్లు ప్రసాద్, మూడవ వార్డు కౌన్సిలర్ సామినేని నరేష్, రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు జయ ప్రకాష్,రామకృష్ణ, వెంకటేశ్వరరావు,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## గురువు జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం

కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 04( వాయిస్ టుడే): రిటైర్డ్ ఇంగ్లీష్ లెక్చరర్ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ చైర్మన్ కీర్తిశేషులు నరెడ్ల నరసింహ రెడ్డి జ్ఞాపకార్థం కరీంనగర్ పట్టణంలోని మాత శిశు ప్రభుత్వ ఆసుపత్రిలో 1989-90 ఎస్ఎస్సి విద్యార్థులందర కలసి అన్నదాన వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఒక ప్రభుత్వ టీచరుగా తన గమ్యాన్ని స్టార్ట్ చేసి తరువాత గవర్నమెంట్ జూనియర్ లెక్చరర్ గా పని చేస్తూ రిటైర్డ్ అయిన తర్వాత మధ్యతరగతి పిల్లలకు అందుబాటులో ఉండాలని సంకల్పంతో రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ని ఏర్పాటు చేయడం జరిగింది. తద్వారా మధ్యతరగతి పిల్లలందరి కూడా ఇంగ్లీష్ మీడియం లో చదివేటువంటి అవకాశాన్ని ఆ గురువు కల్పించడం జరిగింది .అతి తక్కువ ఫీజులతో మంచి విద్యను అందించి ఎందరో విద్యార్థులకు మార్గదర్శిగా నిలిచినటువంటి మా గురువుకు సదా రుణపడి ఉంటాం వారి అడుగుజాడల్లో నడుచుకుంటాం అన్నారు.ఈ కార్యక్రమంలో ధనపురి సాగర్, కొంండ రాంబాబు, బి శేఖర్, కే లక్ష్మణ్ బాబు, ముని గోపాల్, రాఘవేందర్ గోవర్ధన్, మాధవ్, పావనిరెడ్డి, అరుణ పాల్గొన్నారు.




## సంకటహర చతుర్థి సందర్భంగా గణనాధునికి ప్రత్యేక పూజలు



ధర్మపురి, (వాయిస్ టుడే): సంకటహర చతుర్థి సందర్భంగా జగిత్యాల జిల్లా ధర్మపురి పుణ్యక్షేత్రం లో శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి అనుబంధ దేవాలయమైన శ్రీరామలింగేశ్వరస్వామి వారి దేవస్థానంలో గల గణపతికి గణపతి ఉపనిషత్తులతో అబిషేకం హరతి మంత్రపుష్పం కార్యక్రమంలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు పాలెపు ప్రవీణ్ శర్మ, ముత్యాల శర్మ , బొజ్జ సంతోష్ శర్మ, బొజ్జ రాజు శర్మ,స్థానిక వేదపండితులు మధురామ శర్మ, అర్చకులు విశ్వనాథ శర్మ, సాయికుమార్, రెనవేషన్ కమిటి సభ్యులు, సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుకై ధర్మపురి ఎమ్మార్వోకు వినతి



ధర్మపురి, ఆగష్టు 4, (వాయిస్ టుడే) జగిత్యాల జిల్లా ధర్మపురి మండల కేంద్రంలో ధర్మపురి పట్టణ, మండలానికి చెందిన ఆర్యవైశ్యులు స్థానిక గాంధీ విగ్రహం నుండి ఎమ్మార్వో ఆఫీస్ కు ర్యాలీగా వెళ్లి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఆర్యవైశ్య డిమాండ్లు 2000 కోట్ల తో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం బీద ఆర్యవైశ్యుల కొరకు ఇతర కులాల మాదిరిగా ప్రతి ఒక్క బీద కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేయాలని ముక్త కంఠంతో కోరడం జరిగింది అదేవిధంగా బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన విధంగా రాబోయే ఎన్నికల ముందే వీటిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి వినతిని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకొనిపోగలరని కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అక్కనపెల్లి సునీల్ కుమార్, ఆర్యవైశ్య మండల అధ్యక్షుడు కూరగాయల సంతోష్, పట్టణ అధ్యక్షుడు మురికి శ్రీనివాస్, కార్యదర్శి చౌడారపు సతీష్,గుని శెట్టి రవి, గునిశెట్టి శ్రీనివాస్, ముత్యపు రమేష్, జొన్నల ప్రవీణ్, సంతోష్, గందె శ్రీను, చెట్ల మహేష్, పెద్ది శివ, రేణికుంట ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వోని మర్యాద పూర్వకంగా కలిసిన రఘునాథపల్లి మండల నాయకులు



రఘునాథపల్లి ,ఆగస్టు 04.(వాయిస్ టుడే). రఘునాథపల్లి మండల నూతన ఎమ్మార్వో గా బాధ్యతలను స్వీకరించిన పి.యుగేందర్ని మర్యాద పూర్వకంగా కలిసిన భారత రాష్ట్ర సమితి యువజన నాయకులు కుర్ర కమలాకర్ గౌడ్, ఎల్లారెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ మాధవిమధు,మహబూబ్ పాషా, గుండా అనిల్ ,కొత్తపల్లి మహేందర్ ,ఎండీ యాకుబ్ పాషా,యార రమేష్, మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట

### సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం బిజెపి నేతలకు చంపపెట్టు లాంటిది

చేవెళ్ల....జూలై 4 (వాయిస్ టుడే): కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ పై బిజెపి నేతలు కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకుడు సున్నపు వసంతం హెచ్చరించారు.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పై సూరత్ కోర్టు రెండేళ్లు జైలు శిక్ష విధించడంపై సుప్రీంకోర్టు స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన నేపథ్యంలో చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో శుక్రవారం నాడు చేవెళ్ల నియోజకవర్గం కేంద్రంలో టాపాకాయలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకున్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకుడు సున్నపు వసంతం, చేవెళ్ల నియోజకవర్గం సమన్వయ కమిటీ అధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారు శైలజా ఆగిరెడ్డి , సొసైటీ చైర్మన్ దేవర వెంకటరెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి ,మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మల్లేష్ ,డిసిసి ఉపాధ్యక్షులు పడాల రాములు, చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, చేవెళ్ల సొసైటీ డైరెక్టర్లు మధుసూదన్ రెడ్డి , పాటి దామోదర్ రెడ్డి, మైనారిటీ సెల్ మండల ఉపాధ్యక్షుడు చాంద్ పాషా ,చేవెళ్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటరెడ్డి, మైనారిటీ సెల్ పట్టణ అధ్యక్షుడు అజీమ్, మండల మైనారిటీ సెల్ కార్యదర్శి ఖదీర్ , సలీం,జిల్లా ఎస్.సి.సెల్ ఉపాధ్యక్షుడు బి శ్రీనివాస్, బురన్ సురేష్, సాలే శ్రీకాంత్ ,మధు మరియు కాంగ్రెస్ పార్టీ నేతలు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు సరైన పత్రాలు కలిగి ఉండాలి: ఎస్ ఐ తిరుపతిరావు



అశ్వాపురం, ఆగస్టు 4: (వాయిస్ టుడే) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని చింతిరియాల అడ్డరోడ్డు వద్ద శుక్రవారం ఎస్సై తిరుపతి రావు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి వాహనాల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. టు వీలర్ వాహనదారుడు తప్పనిసరి హెల్మెంట్ ధరించాలని, వాహనాలపై ఎలాంటి పెండింగ్ చలానాలు ఉన్న వెంటనే చెల్లించాలని వాహనదారులకు సూచించారు. వాహనదారులు తప్పక ట్రాఫిక్ రూల్స్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఆగస్టు 7వ తేదీన బీసీల దినోత్సవంగా జరుపుకోవాలి: గుంజపడుగు హరికృష్ణ



కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 04( వాయిస్ టుడే): బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు బిందేశ్వరీ ప్రసాద్ మండల్ అని, వారి సూచనల ఫలితంగానే నేడు బీసీలు అనుభవిస్తున్న 27% రిజర్వేషన్ అని 1979 జనవరి ఒకటో తేదీన మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు బిసి స్థితిగతుల మీద సమగ్రమైన నివేదికను ఇవ్వాలని బిందేశ్వరీ మండల్ ప్రసాద్ నేతృత్వంలోనే మండల్ కమీషన్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. బిందేశ్వరీ ప్రసాద్ మండల్ దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను, ముఖ్యంగా విద్యాలో ఉద్యోగాలలో మరియు రాజకీయ వెనుకబాటుతనాన్ని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని అప్పటి జనాభా ప్రాతిపదికన 27% రిజర్వేషన్లను బీసీలకు ఇవ్వాలని మండల్ కమీషన్ సిఫార్సుల మేరకు 1990 ఆగస్టు 7న భారత పార్లమెంట్ బీసీ రిజర్వేషన్లను ఆమోదం చేయడం జరిగింది. ఈరోజు మనం అనుభవిస్తున్న విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ సిఫారసు మేరకే ఆగస్టు 7న ఆమోదం పొందినటువంటి పవిత్రమైన దినాన్ని బిసీలందరూ ఆగస్టు 7ను సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని, ఆగస్టు 7 అనేది బీసీల దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని బీసీ కుల సంఘాలుగా కోరడం జరిగిందని వారు అన్నారు. బిందేశ్వరి ప్రసాద్ మండల్ తన నివేదికలలో బీసీల కోసం అనేకమైన సూచనలు సలహాలు అప్పటి కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని కానీ చాలా వరకు బిసిల సమస్యలను కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు. బిందేశ్వరీ ప్రసాద్ మండల్ వారి జీవితాంతం బీసీల అభివృద్ధి కోసమే పనిచేయడం జరిగిందని. వారు ఒక న్యాయమూర్తిగా, శాసనసభ్యుడిగా, రెండు సార్లు పార్లమెంట్ సభ్యుడిగా, భారత దేశంలోనే మొట్టమొదటి బిసి ముఖ్యమంత్రిగా బీహార్ రాష్ట్రానికి ఎన్నికై చరిత్ర లోకి ఎక్కడం జరిగిందని, వారు సేవలకు గాను భారత ప్రభుత్వం 2001లో వారి పేరు మీద పోస్టల్ ముద్రణ చేసి వారిని గౌరవించుకోవడం జరిగిందని, అలాంటి బిసి మహనీయుడి పేరు మీద కరీంనగర్ జిల్లాలో మొట్ట మొదటిసారిగా బీసీ కులాలలో సేవలు చేసినటువంటి కుల సంఘ నాయకులకు బిసి యూదులు అవార్డులను అందించి సన్మానం చెయ్యాలని నిర్ణయం చేయడం జరిగింది. కావున కుల సంఘాల నాయకులు, బిసి సంఘా నాయకులు ఆగస్టు 7వ తేదీన కరీంనగర్ లోని ఫిలిం భవన్ జరిగే కార్యక్రమానికి హాజరై బిసిల ఐక్యతను చాటి చెప్పవలసిందిగా కోరుతున్నామని బిసి నాయకుడు, తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో వారి వెంట బిసి నాయకులు మేకల చంద్రశేఖర్ యాదవ్, జక్కం సంపత్, జంపాల నర్సయ్య, కిన్నెర సురేష్, సింగిరాల వెంకటస్వామి, కర్రె శ్రీనివాస్, యసం శ్రీనివాస్ యాదవ్, విష్ణు, కృష్ణ యాదవ్, తూల బస్కర్ రావు, సుందరగిరి కొమరయ్య, సంపత్ యాదవ్, గడ్డం విరేందర్ పాల్గొన్నారు.



## ఎంపీ బండి సంజయ్‌ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

కరీంనగర్ టౌన్, ఆగస్ట్ 04( వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన అనంతరం శుక్రవారం హైదరాబాదు కు విచ్చేసిన ఎంపీ బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు. హైదరాబాదులో బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ సన్మాన కార్యక్రమం జరిగింది. కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఇట్టి సన్మాన కార్యక్రమంలో పాల్గొని బండి సంజయ్ కుమార్ ను శాలువా, పూలమాలతో సత్కరించారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కోసం బండి సంజయ్ కుమార్ చేసిన కృషికి తగిన గుర్తింపు దక్కిందన్నారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా బండి సంజయ్ రాణించాలని, మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బిజెపి మీడియా సెల్ కన్వీనర్ కటకం లోకేష్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దురిశెట్టి సంపత్, నాగసముద్రం ప్రవీణ్, శంకరపట్నం బిజెపి మండల అధ్యక్షుడు అనిల్ , నాయకులు ఉప్పరపల్లి శ్రీనివాస్ ,ఈసంపల్లి మహేష్ ,కమలాకర్ రెడ్డి,హరి పాల్గొన్నారు.ద

## అసెంబ్లీలో క్వశ్చన్ హవర్‌లో వైద్యంపై జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల జిల్లా బ్యూరో (ఆగష్టు 04,23)వాయిస్ టుడే:తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్యమే మహా భాగ్యం అనే విధంగా రాష్ట్రం లో వైద్యం లో నూతన శకం ఆరంభం అయింది.సూపర్ స్పెషాలిటీ సేవలు పొందాలంటే నిమ్స్ ఆసుపత్రకి వెళ్లాల్సిన పరిస్తితి.జగిత్యాల లో ఒక సామాన్యుడికి మెరుగైన వైద్యం అందాలంటే కరీంనగర్, వరంగల్ ఎం జి ఎం , హైదరాబాద్ వెళ్ళే పరిస్తితి.ప్రతి జిల్లా కి మెడికల్ కాలేజీ సూపర్ స్పెసిలిటి ఆసుపత్రి కేటాయించడం వల్ల సామాన్యులకు కార్పొరేట్ వైద్యం అందుబాటులోకి వస్తుంది.వరంగల్ లో 24 అంతస్తు ల్లో 2400 బెడ్ ల ఆసుపత్రి నిర్మాణం వల్ల ఉత్తర తెలంగాణ ప్రజలకు చాలా ఉపయోగం, ఈ సందర్భం గా ముఖ్యమంత్రి కి ఉత్తర తెలంగాణ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు.హైదరాబాద్ నలువైపులా సూపర్ స్పెషలిటీ ఆసుపత్రి ల ఏర్పాటు వల్ల ప్రజలకు మెరుగైన వైద్యం అందుబాటులోకి వస్తుంది అని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన వైద్యం చేరువైనది అని సంజయ్ అన్నారు.

## టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్‌కు సన్మానం



జగిత్యాల జిల్లా బ్యూరో (ఆగస్టు04,23) వాయిస్ టుడే:తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ సమావేశం శుక్రవారం మాజీ ఎంపీ, కమిటీ చైర్మన్ మధుయాష్కీ అధ్యక్షతన హైదరాబాద్ లోని గాంధీభవన్ లో జరిగింది. ఈ సమావేశానికి జగిత్యాల జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, బండ శంకర్, ముంజాల రఘువీర్ గౌడ్ లు హాజరయ్యారు. ఈ సందర్బంగా కమిటీ చైర్మన్ మధుయాష్కీ ని సభ్యులు ఘనంగా సన్మానించారు.

## మోడీ నియంతృత్వ పాలనకు సుప్రీం కోర్టు తీర్పు చెంప పెట్టు

### సుప్రీం కోర్టు తీర్పు పై కాంగ్రెస్ శ్రేణులు హర్షం

### వర్షంలోనూ టపాసులు పేల్చి సంబురాలు



జగిత్యాల జిల్లా బ్యూరో (ఆగష్టు 04,23)వాయిస్ టుడే :రాహుల్ గాంధీ సభ్యత్వ రద్దు పై సుప్రీంకోర్టు స్టే ఇవ్వడం పై కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు చేసుకున్నారు.జగిత్యాల జిల్లా కేంద్రం లో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటి పర్తి విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు.రాహుల్ గాంధీ కి అనుకూలంగా నినాదాలు చేశారు. ప్రశ్నించే వారిని అనగద్రొక్కే కేంద్ర ప్రభుత్వ వైఖరి పై ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత్ జో డో యాత్ర తో కన్యా కుమారి నుండి కాశ్మీర్ వరకు భారత జాతిని ఏకం చేసేందుకు రాహుల్ గాంధీ యాత్ర చేపడితే యాత్ర కు వచ్చిన అపూర్వ స్పందన, ప్రజల్లో రాహుల్ గాంధీకి పెరుగుతున్న ఆదరణ ఓర్వలేక, మోడీ పాలనలో అవినీతి ని ప్రశ్నించినందుకు వేటు వేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తే, సుప్రీంకోర్టు మోడీ నియంతృత్వ పాలనకు చెంప పెట్టు లాంటి తీర్పు ఇచ్చి, ప్రజాస్వామ్యాన్ని పరి రక్షించింది. మోడీ పాలనలో అవినీతి, అక్రమాలను నిలదీస్తే అధికారాన్ని అడ్డుగా పెట్టుకొని, ప్రశ్నించే గొంతు అణచి వేస్తున్నారు.రాహుల్ గాంధీ పై బిజెపి కుట్ర పూరిత కేసులు పెట్టింది.సుప్రీం కోర్టు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కల్లేపల్లి దుర్గయ్య, గుండా మధు, గాజుల రాజేందర్, మొజొద్దిన్, బీరం రాజేశం, నేహాల్, చాంద్ పాషా, రమేష్ రావు, కమటల శ్రీనివాస్, పుప్పాల అశోక్, అజార్,రజనీ కాంత్, మొహమ్మద్ హాబీబ్, మారు గంగారెడ్డి, రాధా కిషన్,చిట్ల అంజన్న, సావాన్ తోట నరేష్, రోహిద్, సిరాజ్, ప్రదీప్,జమీల్,భార్గవ్ పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయి తొలిమెట్టు ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం



ముస్తాబాద్ ఆగస్టు 04 (వాయిస్ టుడే): ముస్తాబాద్ మండల కేంద్రంలో మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమిన్నోత పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు ప్రాథమిక స్థాయి ఒకటి నుంచి ఐదు తరగతి బోధనలో భాగంగా తొలిమెట్టు శిక్షణ కార్యక్రమం ఆరు రోజుల పాటు జెడ్పి హెచ్ఎస్.నామాపూర్ లో జరుగుతుంది. నేడు మూడవరోజు గణిత సబ్జెక్టు శిక్షణ జరిగినది. ఇట్టి శిక్షణ కేంద్రాన్ని జిల్లా డీఆర్పీలు సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. తొలి మెట్టు శిక్షణలో భాగంగా మూడు సబ్జెక్టులు తెలుగు, గణితం, ఆంగ్లం, ఒక్కో సబ్జెక్టు రెండు రోజులపాటు ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మండల విద్యాధికారి బుక్యా బాన్నాజి . తెలిపారు. ఇట్టి తొలిమెట్టు శిక్షణ మండల నోడల అధికారిగా బుక్య విఠల్ నాయక్ . వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాధా కిషన్ రావు, ప్రభాకర్ , సమ్మయ్య, రాష్ట్ర రిసార్ట్స్ పర్సన్ శ్యాంసుందర్ శర్మ ఆర్పీలు శివశంకర్ రాజేందర్ అలాగే . ఎం ఆర్ సి .సిబ్బంది శ్రీకాంత్ రెడ్డి, రాజేందర్ సాయి కుమార్ లు, పాల్గొన్నారు



## పిర్జాదిగూడ నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మేయర్ జక్కా వెంకట్ రెడ్డి

పిర్జాదిగూడ, జులై 04(వాయిస్ టుడే ): పీర్జాదిగూడ మున్సిపల్ కమీషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇస్లావత్ నమ్య ను మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చెంగిచెర్ల ఎంఎల్ఆర్ కాలనీలో కాస్మోస్ - డ్రైవ్ - ఇన్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం

### ముఖ్య అతిథిగా విచ్చేసిన తలసాని సాయి కిరణ్ యాదవ్



చెంగిచెర్ల, జులై 04(వాయిస్ టుడే ): చెంగిచెర్ల లోని ఎమ్ ఎల్ ఆర్ కాలనీలో Cosmos- drive- in సెంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన తలసాని సాయికిరణ్ యాదవ్, కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, స్థానిక కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్, కొత్త సాయి గౌడ్, బి ఆర్ ఎస్ యూత్ ప్రసిడెంట్ అంజి యాదవ్, కొత్త విక్రమ్ గౌడ్, బింగి యోగేష్ యాదవ్. మరియు రెస్టారెంట్ యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు. ప్రజలకు మంచి నాణ్యమైన టేస్టీ ఫుడ్ ను అందించి, దిన దిన అభివృద్ధి కావాలని మంచి పేరు తెచ్చుకోవాలి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఏ రకమైన బ్లడ్ క్యాన్సర్ కైనా వైద్యం చేస్తాం

### హైదరాబాద్ యశోద హాస్పిటల్ డాక్టర్ గణేష్ సత్వార్



ఖమ్మం: ఏ రకమైన బ్లడ్ క్యాన్సర్ కైనా వైద్యం చేస్తాంమని హైదరాబాద్ లోని సోమాజిగూడా యశోద హాస్పిటల్ డాక్టర్ గణేష్ సత్వార్ తెలిపారు.నగరంలో ని స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ గణేష్ శత్వార్ మాట్లాడుతూ బ్లడ్ క్యాన్సర్ లో ముఖ్యంగా మూడు రకాల ప్రమాదకర మైనటువంటి క్యాన్సర్లు ఉన్నాయని వాటిలో లుకేమియా , లింఫోమా , హేమటోలాజిక్ లు అనే మూడు రకాలైనటువంటి ప్రమాదకరమైనటువంటి బ్లడ్ క్యాన్సర్లు చెందినవని, వీటిలో 67 సంవత్సరాల అత్యంత ఆధునాతన వయసు కోసం అప్లో ఇడెంటికల్ ట్రాన్స్ ప్లాంట్ చేసి సక్సెస్ ను సాధించడం జరిగుతుందన్నారు. బిఎంటి కోసం ఇద్దరు సోదరులకు ప్రపంచంలోనే మొట్టమొదటి సింగిల్ అంతర్జాతీయ దాత మూలకనాలు ఉపయోగించ బడుతున్నాయని, బ్లడ్ క్యాన్సర్ బ్లడ్ డిసీజెస్ సర్వైవర్ కలుసుకున్నప్పుడు బ్లడ్ క్యాన్సర్ గురించి అవగాహన పెంపొందించుకుంటామని ,వ్యాధి బారిన పడిన వారిని ఆదుకుంటామని అన్నారు. ఈ ప్రాణాంతక పరిస్థితికి నివారణ కనుగొనే దిశగా కృషి చేస్తామని తెలిపారు . నయమైన బ్లడ్ క్యాన్సర్ బతికిన వారి నుండి వినడానికి అదే అనుభవంలో ఉన్న ఇతరులకు ఇది చాలా స్ఫూర్తిదాయకంగా సహాయకరంగా ఉంటుందని పేర్కొన్నారు . ఇప్పటికే హైదరాబాదులోని యశోద హాస్పిటల్ లో వేలమంది బ్లడ్ క్యాన్సర్ రోగులకు వైద్యం చేసి సక్సెస్ అయినట్లుగా డాక్టర్ గణేష్ తత్వార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ లో చికిత్స అందుకుని కోలుకున్న ఖమ్మం ప్రాంతానికి చెందిన పేషెంట్ నాగేశ్వరావు పాల్గొన్నారు.

## కూలి పనులు చేసిన చేతులు డాక్టరేట్ పట్టా అందుకున్నాయి



తిరుమలాయపాలెం ఆగస్టు 4: కూలి పనులు చేసి కష్టించిన చేతులే నేడు డాక్టరేట్ పట్టా అందు కున్నాయి. అవును నిజమే తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన వెంకమ్మ,నరసయ్య అనే నిరుపేద దంపతులకు వెంకటబిక్షమయ్య జన్మించారు.ఎన్నో కఠోర శ్రమలు అనుభవించి ఉన్నత చదువులు అభ్యసించాడు. డెంగ్యూ వైరస్ పై ఆయన చేసిన అధ్యయనానికి ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, హపూర్ జిల్లా మాండ్ యూనివర్సిటీ ద్వారా ఆయన డాక్టరేట్ పట్టా అందుకున్నారు.

# డబుల్ ఇళ్ల పట్టా సర్టిఫికేట్ కోసం వ్యక్తి హల్‌చల్

**ప్రధాన రహదారిపై పెట్రలో బాటిల్‌తో అత్మహత్యయత్నం...**

**ఆర్టీసీ బస్సుకు అడ్డుగా వేళ్లడంతో కాలుపై నుంచి వేళ్లిన బస్సు...**

**తీవ్ర గాయాలతో సంగారెడ్డి అసుపత్రికి తరలింపు...**

**డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కోసం ఓ వ్యక్తి పెట్రోల్ బాటిల్‌తో హల్‌చల్**

పుల్కల్: ఇళ్లు మంజూరైనప్పటికి సర్టిఫికేట్‌ను ఇవ్వడంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు జాప్యం చేస్తున్నారని నిరసిస్తూ శుక్రవారం పుల్కల్‌కు చెందిన బట్టి చిరంజీవి రాజు అనే వ్యక్తి మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై పెట్రలో బాటిల్‌తో నిరసనకు దిగాడు. రహదారిపై వెళ్తున్న వాహనాలను అడ్డుకున్నాడు. ఈ క్రమంలో రహదారిపై వేళ్తున్న ఆర్టీసీ బస్సుకు ఒక్కసారిగా అతను అడ్డుగా వెళ్లడంతో అతని కాలుపై నుంచి వేళ్లింది. ప్రభుత్వం పుల్కల్‌లో నూతనంగా మండల కేంద్రంలో 48 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించింది. ఈ పనులు ఇటీవల పూర్తి కావడంతో ఇండ్ల కేటాయింపు కోసం డ్రా పద్దతిన లబ్దిదారులను ఎంపిక చేశారు. తన భార్య బట్టి మమత పేరిట డి1 సెక్షన్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు మంజూరు కాగా, లబ్దిదారులందరూ ఆ ఇండ్లలోనే నివాసం ఉంటున్నారు. అయితే సర్టిఫికే ట్ల పంపిణీని మాత్రం మంత్రి చేతుల మీదుగా అందించేందుకు సర్టిఫికేట్‌లను లబ్దిదారులను ఇవ్వనట్లుగా తెలుస్తొంది. ఈ విషయంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని నిరసిస్తూ పుల్కల్ ప్రధాన రహదారిపై పెట్రోల్ బాటిల్‌తో హల్‌చల్ చేశాడు. రహదారిపై వేళ్తున్న వాహనాలను అడ్డుకునే ప్రయత్నం చేశాడు. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు కూడ అంతరాయం ఏర్పడింది. రహదారిపై ఆర్టీసీ బస్సు వేళ్తుండగా, అతను అకస్మాత్తుగా బస్సుకు అడ్డుగా వేళ్లడంతో అతని కుడి కాలుపై నుంచి బస్సు వేళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ విజయ్ కుమార్ క్షతగాత్రున్ని సంగారెడ్డి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ విషయమై పుల్కల్ తహశీల్దార్ రాజయ్యను వివరణ కొరగా పుల్కల్‌లోని డబుల్ ఇండ్ల కేటాయింపు జరిగింది. బట్టి మమత పేరిట ఇళ్లు మంజూరైంది. డబుల్ ఇండ్లలోనే నివాసం ఉంటున్నారు. సర్టిఫికేట్‌లు పంపిణి జరగలేదని తహశీల్దార్ తెలిపారు.




వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శనివారం 5 ఆగస్టు 2023

# ఎన్నికల నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేయండి

ఈ.ఆర్.ఓ., బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా..!

ఎన్నికల సంబంధ అంశాలపై అధికారులతో సమావేశం....



**వరంగల్ క్రైం బ్యూరో , ఆగస్టు 4 (వాయిస్ టుడే ప్రతినిధి):** ఎన్నికల నిర్వహణ ప్రణాళిక (ఎలక్షన్ మేనేజ్ మెంట్ ప్లాన్) సిద్ధం చేయాలని ఈ.ఆర్.ఓ., జిడబ్ల్యూ ఎంసీ కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఈ.ఆర్. ఓ. అధికారులకు ఆయన మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని మండలాల వారీగా మొత్తం ఓటర్ల సంఖ్య తో పాటు వేరు వేరుగా స్త్రీ, పురుషుల ఓటర్ల జాబితాను సిద్ధం చేసిపెట్టుకోవాలని, నియోజకవర్గ పరిధి లో 44 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిన నేపద్యంలో పోలీసు అధికారులతో సంప్రదించి నిర్ధారణ జరిపి జాబితా సిద్ధం చేసి పెట్టుకోవాలని, ఎన్నికల సెక్టోరల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి తగు శిక్షణ ఇవ్వాలని, ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం 1350 ఓట్ల కంటే ఎక్కువ ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి, అదనపు పోలింగ్ కేంద్రాలను గుర్తించి మౌలిక సదుపాయాలు కల్పించి సిద్ధం చేసుకోవాలని ఏ.ఆర్. ఓ.లను ఆదేశించారు. ఈ సమావేశంలో సెక్రటరీ విజయ లక్ష్మి, తహశీల్దార్ నాగేశ్వర రావు, ఎన్నికల డి.టి. రవి తదితరులు పాల్గొన్నారు.

# నాలాల పూడికతీత ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయండి

వరంగల్ బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా ఆదేశాలు..

శాకరాశి కుంట లో డీ-సిల్టింగ్ ప్రక్రియ పరిశీలన...



**వరంగల్ క్రైం బ్యూరో, ఆగస్టు 4 (వాయిస్ టుడే ప్రతినిధి):** నాలాల పూడికతీత ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా పరిధిలోని 39వ డివిజన్లోని సాకరాశి కుంట లో కొనసాగుతున్న డీ-సిల్టింగ్ పనులను, కీర్తి బార్ వద్ద నిర్మాణంలో ఉన్న నాలా పనుల పురోగతిని కమీషనర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించి గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నాలాల్లో మురుగు, బురద, చెత్త, చెదారం చేరిందని, అట్టి వ్యర్థాలను తొలగించడానికి అదనపు సిబ్బందితో పాటు అదనంగా జేసీబీలను అద్దె ప్రతిపాదికగా ఏర్పాటు చేసుకోని తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఎం.హెచ్. ఓ.డా.రాజేష్, శానిటరీ సూపర్ వైజర్ సాంబయ్య, ఏ.ఈ. ముజామిల్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే అరూరి



**వరంగల్ జిల్లా బ్యూరో ఆగస్ట్ 4, (వాయిస్ టుడే ప్రతినిధి):** బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా వరంగల్ నగరంలో ఇటీవల కురిసిన వర్షాలకు లోతట్టు ప్రాం తాలు జలమయం అయ్యాయని మంత్రి కి వివరించారు. ముఖ్యంగా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని విలీన గ్రామాలు, అనేక కాలనీలలో ఇళ్లలోకి వరద నీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరద నీటితో రోడ్లు, డ్రైన్లు దెబ్బతిన్నాయని వాటి మారమ్మతులకు నిధులు కేటాయించాలని మంత్రి కేటీఆర్ ని కోరారు. అలాగే నూతనంగా ఏర్పడిన వర్ధన్నపేట మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి కేటీఆర్ త్వరలోనే అవసరమైన నిధులను మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

# యువత చూపు బీజేపీ వైపు...



**వరంగల్ జిల్లా బ్యూరో ఆగస్ట్ 4, (వాయిస్ టుడే ప్రతినిధి):** వరంగల్ లోని 40 వ డివిజన్ డీకే నగర్ ప్రాంతానికి చెందిన యువ నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర నాయకులు వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు వేముల లోక్ కుమార్, ఎండి అజార్, వేముల సుధీర్, ఎండి ముస్తఫా, కంది క్రాంతి, సిహెచ్ సాయికుమార్, శ్రీచరణ్ కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. యువత కు దారి చూపించడం వారిని దేశ ప్రయోజకులు గా మార్చడం ఒక్క బీజేపీ వల్లనే సాధ్యమని పేర్కొన్నారు

# ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం

**కామరెడ్డి పట్టణం, ఆగస్టు 4 (వాయిస్ టుడే):** కామారెడ్డి పట్టణం లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం కాయమని 36వ వార్డు ఇంచార్జి దేవుని సూర్యప్రసాద్ ఆశభావం వ్యక్తం చేశారు. 36వ వార్డు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పతకాలను వివరించారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కాయమని 36 వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి దేవుని సూర్య ప్రసాద్ అన్నారు. శనివారం పట్టణంలో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం పేరుతో వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే రాష్ట్రంలో, కేంద్రంలో ప్రవేశ పెట్టె పథకాలను ప్రజలకు వివరించారు. కుటుంబ పాలనా పార్టీ టీఆరెఎస్ పార్టీ ని గద్దె దించడం కాయమని అన్నారు. తెరాస ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎవరికి కూడా న్యాయం జరగలేదాన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చందు, శంకర్ రావు, కిషన్ రావు, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ స్థాయిలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్



**వరంగల్ జిల్లా బ్యూరో ఆగస్ట్ 4, (వాయిస్ టుడే ప్రతినిధి):** ఉచిత మెగా హెల్త్ క్యాంప్ కార్పొరేట్ స్థాయిలో నిరుపేదలకు మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటుచేసి వైద్య పరీక్షలతో పాటు మందులను కూడా ఉచితంగా ఇవ్వడం జరిగింది. సిహెచ్ రంగయ్య జిల్లా కార్యదర్శి వరంగల్ సిపిఎం పార్టీ వరంగల్ జిల్లా రంగశాయిపేట ఏరియా కమిటీ ఆధ్వర్యంలో మాధవ హాస్పిటల్ శంబునిపేట డా. రాజగోపాల్ గారు లయన్స్ క్లబ్ వారి సహకారంతో నిరుపేదలైన్ ప్రగతినగర్ (జక్కలోద్ది)లో నివాసం ఉంటున్న ప్రజలకు ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగిందని జిల్లా కార్యదర్శి రంగయ్య అన్నారు కార్పొరేట్ స్థాయిలో డా రాజగోపాల్ నిరుపేదలకు మెగా హెల్త్ క్యాంపులను ఏర్పాటుచేసి వైద్య పరీక్షలతో పాటు మందులను కూడా ఉచితంగా అందజేయడం చాలా సంతోషం అన్నారు రంగశాయిపేట ఏరియా కార్యదర్శి మాలోతు సాగర్ మాట్లాడుతూ తినడానికి తిండి లేని స్థితిలో గుడిసెలు వేసుకొని జీవనము సాగిస్తున్న పేద ప్రజలకు శుక్రవారం మాధవ ఆసుపత్రి మెగా హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసి సుమారు 570 మందికి ఉచితంగా వైద్య పరీక్షలతో పాటు మందులను పంపిణీ చేసినందుకు కృతజ్ఞతలు అన్నారు మంచి మనసుతో ప్రజల దగ్గరికి వచ్చి ఉచితంగా వైద్యం చేసినందుకు ప్రజల కళ్ళలో నుండి ఆనంద భాష్పాలు వెదజల్లాయి అన్నారు డా. రాజగోపాల్ మాట్లాడుతూ రాబోయేరోజుల్లో నగరంలోని నిరుపేదల కోసం మరిన్ని కార్పొరేట్ స్థాయి వైద్యంతో ముందుకు వచ్చి ఉచిత మెగా క్యాంపులను ఏర్పాటు చేస్తమన్నారు ఈరోజు జక్కలోద్దిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేద వారికి వైద్య పరీక్షలతో పాటు మందులను పంపిణీ చేసినందుకు చాలా సంతోషంగా ఉంది అన్నారు . ఇందులో భాగంగా మాధవ హాస్పిటల్ మరియు పర్నిక దంత వైద్యశాల డా. జంగా రాజేంద్ర ప్రసాద్రెడ్డి,లయన్స్ క్లబ్ బృందని సిపిఎం నాయకులు అభినందించారు ఇదేగాక సాగర్ మాట్లాడుతూ మాధవ ఆసుపత్రిలో తక్కువ ధరలకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యుల బృందం తో పాటు సిబ్బంది లయన్ క్లబ్ తరుపున చలమల సత్యనారాయణ వడ్లకొండ జగన్నాదం వలపదాసు కృష్ణ మరియు సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు గణేపాక ఓదెలు మాలోతు ప్రత్యుష మీడియా ఇంచార్జ్ గజ్జ చందు శాఖ కార్యదర్శులు జన్ను భరత్ శ్యామ్ అల్లాడి యాకయ్య కోటేశ్వర్ వెంకటేశ్వర్లు హరినాధ్ రఘుపతి లక్షణ్ నరేష్ పూర్ణ కవిత స్వాతి స్వప్న మమత శివ వెంకన్న మంద కిట్టు రామగిరి అనీల్ పాల్గొన్నారు.

# 39వ డివిజన్ మున్నూరు కాపు సంఘం కార్యవర్గం ఎన్నిక



**వరంగల్ (వాయిస్ టుడే):** గ్రేటర్ వరంగల్ 39వ డివిజన్ మున్నూరు కాపు కమిటీని వరంగల్ జిల్లా మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మంద శ్రీనివాస్ పటేల్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు ఎన్నుకున్నారు. ఇదే డివిజన్ నుండి జిల్లా కార్యవర్గంలోకి ప్రధాన కార్యదర్శిగా ముత్యాల విజయ్ పటేల్, గౌరవ సలహా సభ్యులుగా సిరికొండ సతీష్ పటేల్,డివిజన్ అధ్యక్షుడిగా ఇండ్ల రవి పటేల్, ఉపాధ్యక్షులు కేతిడి మధు పటేల్ సర్వు సమ్మయ్య పటేల్,ప్రధాన కార్యదర్శి వంచనగిరి కిషోర్ పటేల్, సహాయక కార్యదర్శి మిట్టపల్లి రవీందర్ పటేల్, ఆర్గనైజర్ ఆకుల రాజేష్ పటేల్, కార్యవర్గ సభ్యులు గందే సాయికుమార్ పటేల్ ,నూనె శ్రీనివాస్ పటేల్,చిందం రాజు పటేల్, అంచూరి రమేష్ పటేల్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మందా శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కుల సంఘాలు ఉండాలనే మంచి ఉద్దేశంతో ఈ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేస్తూ కులాభివృద్ధికి కమిటీ సభ్యులందరు తోడ్పడాలనీ ఈ సందర్బంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మెంతుల యాదగిరి పటేల్ ,పుప్పాల శ్రీనివాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# సంగెం తహసిల్దారుగా రాజ్ కుమార్ బాధ్యతలు స్వీకరణ



**పరకాల (వాయిస్ టుడే):** సంగెం మండల నూతన తహసిల్దారుగా రాజ్ కుమార్ పదవి బాధ్యతలు స్వీకరించారు హనుమకొండ జిల్లా తహసిల్దారుగా పనిచేసి వరంగల్ జిల్లా సంగెం తహసిల్దారుగా శుక్రవారం రాజకుమార్ బాధ్యతలు స్వీకరించారు తహసీల్దార్ కు డిప్యూటీ తహసిల్దార్ రాజేశ్వరరావు ఆర్ఎస్ఐ శారద రవి సిబ్బంది పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

# గాంధీభవన్‌లో రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం



**కామరెడ్డి పట్టణం, ఆగస్టు 4, వాయిస్ టుడే:** పరువునష్టం కేసులో రాహుల్ గాంధీ పై సూరత్ కోర్టు ఇచ్చిన శిక్ష పై సుప్రీంకోర్టు స్టే " రాహుల్ గాంధీ ఎప్పటికీ కడిగిన ముత్యమే" ఇది విద్వేషంపై విజయం" నిజమే గెలుస్తుందని తమ పోరాటానికి విజయం లభించిందని హర్షం వ్యక్తం చేస్తూ గాంధీభవన్‌లో రాహుల్ గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ పటాకులు కాలుస్తూ సంబరాలుచేసుకున్న ఏఐసీసీ సెక్రెటరీ తెలంగాణ ఇంచార్జ్ మాణిక్రావు ఠాక్రే మాజీ మంత్రి షబ్బీర్ అలీ అంజన్ కుమార్ యాదవ్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు.

# బీడీ కార్మికులకు షరతులు లేకుండా జీవన భృతి ఇవ్వాలి

ఆగస్టు 7న ఛలో నిజామాబాద్ కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్ బిఎల్‌టియు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్




**కామారెడ్డి బ్యూరో, ఆగస్టు 4 (వాయిస్ టుడే):** బీడీ కార్మికులందరికీ షరతులు లేకుండా జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 7న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున బీడీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని దండి వెంకట్ కోరారు. 2019 లో ఎన్నికల సందర్భంగా కేసీఆర్ ఎన్నికల్లో అప్పటి టిఆర్ఎస్,ఇప్పటి బీఆర్ఎస్ గెలిస్తే బీడీ కార్మికులకు షరతులు లేకుండా 2016 జీవన భృతి ఇస్తామని హామీ ఇచ్చి ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇప్పటికీ వరకు ప్రకటించలేదన్నారు. శుక్రవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లోగల బిఎల్ఎఫ్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 8 లక్షల మంది బీడీ కార్మికులు సరైన ఉపాధి అవకాశాలు లేక అనేక ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న బీడీ కార్మికులకు షరతులు లేకుండా 2016 జీవన భృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 7న ఛలో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో బీడీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్స్-బి ఎల్ టి యు రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ అన్నారు.

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రోడ్లు భవనాల అతిథి

గృహం నుండి ఉదయం 11 గుంటలకు ప్రదర్శన ప్రారంభం అవుతుందని తెలిపారు. ఆగస్టు 7న బిఎల్ టియు అనుబంధ బహుళజన బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బహుజన మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత, బిఎల్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల రాజేందర్, అధ్యక్షులు కాంబ్లే మధు, జిల్లా నగర నాయకులు ప్రవీణ్ సింగ్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్




**కామారెడ్డి బ్యూరో, ఆగస్టు 4 (వాయిస్ టుడే):** గురువారం కామారెడ్డి ఐ.డి.ఓ.సి లోని సమావేశ మందిరంలో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులు, సూపర్వైజర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిరోజు ఇంటింటికి వెళ్లి ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కలిగిస్తూ 30 ఏళ్ళు పైబడిన ప్రతి ఒక్కరు షుగర్, బీ.పి చెక్ చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వాసుపత్రులల్లో సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలని కోరారు. క్లిష్ట పరిస్థితులలో మాత్రమే (సి సెక్షన్ ) సిజేరియను చేపట్టాలని వైద్యాధికారులకు సూచించారు. పి హెచ్.సి వారీగా వివిధ కార్యక్రమాల పనితీరును సమీక్షిస్తూ ప్రసవాలు తక్కువగా చేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. వచ్చే సమీక్ష నాటికీ మెరుగుపడాలన్నారు. ఈ సందర్భంగా టి -హబ్ ల పనితీరును సమీక్షిస్తూ ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి ప్రతి రోజు కనీసం 15 శాంపుల్స్ పంపేలా చూడాలన్నారు. మాతా, శిశు సంరక్షణ, సార్వత్రిక టీకాలు,టిబి, షుగర్ వంటి కార్యక్రమాలపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి లక్ష్మణ్ సింగ్, డిప్యూటీ డి ఏం అండ్ హెచ్ ఓ లు, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, సూపర్వైజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

## వడ్డేపల్లి సుభాష్ రెడ్డి



**కామారెడ్డి/ఎల్లారెడ్డి, ఆగస్టు 4, వాయిస్ టుడే:** స్థానిక ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి గారు మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వము రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఇది వచ్చే ఎన్నికలలో రైతులను మభ్య పెట్టాలని ఉద్దేశంతో ఎన్నికల స్టంట్ లో భాగంగా జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఎలాంటి షరతులు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రూపాయలు రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించిన నేపథ్యంలో భయపడి ముందుగానే ఈ ప్రకటన చేయడం తెలంగాణ సమాజానికి అందరికీ అర్థం అవుతుందని అన్నారు. 2018 వరకు కటాఫ్ డేటు ఉన్నవారికి చేస్తామన్నడం సమంజసం కాదు అన్నారు అదేవిధంగా కుటుంబానికి ఒక యూనిట్ మాత్రమే తీసుకుంటే చాలామంది రైతులు నష్టపోతారని అన్నారు 2014 ఎన్నికల వాగ్దానం ప్రకారం మిత్తి మరియు అసలు అన్ని కలిపి మాఫీ చేసి అందరికి వర్తింపజేయాలని డిమాండ్ చేశారు రుణమాఫీ చేయడానికి కోసం హైదరాబాద్ లోని కోకాపేట్ లోని కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు వేలంపాటేసి తెలంగాణ రాష్ట్రాన్ని అమ్ముకుంటున్నారని ఆరోపించారు.. పూర్తిగా రుణమాఫీ అయ్యేంతవరకు ఏ ఒక్క రైతు కూడా పాలాభిషేకాలు చేయొద్దని విజ్ఞప్తి అన్నారు కావున రైతులందరికీ ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రధాన డిమాండ్ అని అన్నారు లేనిచో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి రైతుకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడు రెడ్డి జనార్ధన్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి పెట్ మండల అధ్యక్షుడు ధనుంజయ్, వైస్ ఎంపీపీ నర్సింలు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు కషిరాం, మాజీ ఎంపీటీసీ గోవింద్ నాయక్, మాజీ సర్పంచ్ నారా గౌడ్, మండల మైనారిటీ అధ్యక్షుడు యూనుస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిజాం, నాగిరెడ్డి పెట్ మండల సెల్ అధ్యక్షులు సాయిలు, మండల సీనియర్ సుఖేందర్ రెడ్డి, శాకిల్, యువజన నాయకులు రావి,జీవన్, రావి, బాబీ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాల్లో కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు



**మేడ్చల్ మల్కాజ్గిరి/కలెక్టరేట్, ఆగస్టు 4, (వాయిస్ టుడే):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్, శుక్రవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని , మేడ్చల్, మల్కాజిగిరి, కూకట్పల్లి, కుత్బుల్లాపూర్, ఉప్పల్, అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శాసనసభ నియోజకవర్గ పరిధిలో గల ఎన్నికల పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల షిఫ్టింగ్, నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, నూతన ఓటరు నమోదు, ఎన్నికల సందర్భంగా పొలిటికల్ పార్టీలు పాటించాల్సిన అంశాలపై చర్చించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ అమోయ్ కుమార్ మాట్లాడుతూ నియోజక వర్గాల పరిధిలో పోలింగ్ కేంద్రాల మార్పులు, చేర్పులు, కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి అవసరమైన ముందస్తు ప్రణాళికతో ఎటువంటిఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. 1350 కు మించి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలలో అదనపు ఓటర్ల కోసం కొత్త పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ల సౌలభ్యం కొరకు కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ కేంద్రాలను షిఫ్ట్ చేశామని తెలిపారు. ఈ విషయంలో అన్ని రకాల సౌకర్యా లు ఉన్న భవనాల్లో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నం దున పోలింగ్ కేంద్రం ప్రాంతం (లొకేషన్) మారే అవకా శాలు ఉంటాయని ఈ విషయంలో రాజకీయ పార్టీలు సహక రించాలన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాలు మారే వివరాలను కలెక్టర్ అమోయ్ కుమార్ సమావేశంలో అధికా రులకు, రాజకీయ పార్టీల నాయకులకు తెలియజేశారు. అనంతరం ఆయా రాజకీయ పార్టీల నాయకులు సలహాలు, సూచనలు చేయగా కలెక్టర్ స్పందిస్తూ వారి సూచనలు, సలహాలను పరిగణలోకి తీసుకొంటామని సమావేశంలో స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల రిటర్నింగ్ అధికా రులు (ఈఆర్వో)లు ప్రతి ఒక్కరూ అన్ని పోలింగ్ కేంద్రాలను తప్పకుండా స్వయంగా వెళ్ళి పరిశీలించాల్సిందిగా కలెక్టర్ అమోయ్ కుమార్ ఆదేశించారు. ఈ విషయంలో 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన నూతన ఓటర్ కార్డు కొరకు మరియు నివాస స్థలం మార్పు, నెమ్ కరెక్షన్, ఏజ్ కరెక్షన్ లకు ఫామ్ 6, ఫామ్ 7, ఫామ్ 8 ల ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అలాగే ఫారమ్ 6,7,8 లకు సంబంధించి బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్వో)ల వద్ద నుంచి స్వీకరించిన వాటిని జాగ్రత్తగా అప్లోడ్ చేయాలని ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ అమోయ్ కుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా ఓటర్ల జాబితా తయారీకి అన్ని చర్యలను పారదర్శకంగా తీసుకుంటున్నామని దీనికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, బూత్ లెవెల్ ఏజెంట్లు తమ సహకారాన్ని అందించి రాబోయే సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్రెడ్డి, అభిషేక్ అగస్త్య, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, మల్కాజిగిరి, కీసర ఆర్డీవోలు శ్యామ్ ప్రకాశ్, రాజేశ్ కుమార్, బిఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ, సీపీఐ, సీపీఎమ్ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు



**మేడ్చల్ మల్కాజ్గిరి/జవహర్ నగర్, ఆగస్టు 4 (వాయిస్ టుడే):** తొమ్మిదవ డివిజన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని అభివృద్ధి ఎరగని కాలనీలు టిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అద్దంలో మెరుస్తున్నాయని కార్పొరేటర్ శారదా మనోహర్ రెడ్డి అన్నారు శుక్రవారం కార్పొరేషన్ లోని తొమ్మిదవ డివిజన్ సంతోష్ నగర్ లో 190 మీటర్ల అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కార్పొరేటర్ ఆధ్వర్యంలో రూప్ 10 లక్షల మున్సిపల్ సాధారణీధులతో డ్రైనేజీ పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మేయర్ మేకల కావ్య మాట్లాడుతూ కార్పొరేషన్ లో ఎక్కడ చూసినా ఉద్యమ స్ఫూర్తితో ప్రగతి పనులు సాగుతున్నాయని మంత్రి మల్లారెడ్డి సహకారంతోనే జవహర్ నగర్ కు మంచి రోజులు వచ్చాయని అన్నారు గత పాలకులు అభివృద్ధిని పట్టించుకోలేదని తెలంగాణ ప్రభుత్వంలోనే కార్పొరేషన్ మోడల్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు డివిజన్ కు అత్యధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తున్నందుకు మంత్రి మల్లారెడ్డి మేయర్ మేకల కావ్యకు కార్పొరేటర్ శారదా మనోహర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శ్రీనివాస్ కార్పొరేటర్లు డివిజన్ నాయకులు మరియు మహిళలు టిఆర్ఎస్ నాయకులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు: ఎస్పీ వినీత్



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 04 (వాయిస్ టుడే):** ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ డాక్టర్ వినీత్ పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలను నడుపుతూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తిస్తే చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవాలనీ ఆయన పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఎస్పీ డా.వినీత్.జి కొత్తగూడెం, భద్రాచలం పట్టణ ట్రాఫిక్ పోలీస్ అధికారులు, సిబ్బందితో ఎస్పీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారు ఎవరైనా సరే ఉపేక్షించవద్దని ఆదేశించారు. వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై నిరంతరం అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నిత్యం రోడ్డు ప్రమాదాల బారిన పడి ఎంతోమంది తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని,కొంతమంది విగత జీవులుగా మారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని అన్నారు. జిల్లాలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి అక్కడ ప్రమాద సూచిక గుర్తులను ఏర్పాటు చేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై నిత్యం వాహన తనిఖీలు చేపట్టి చట్టపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలను నడుపుతూ పట్టుబడిన వారికి కౌన్సిలింగ్ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఎక్కువసార్లు ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ పట్టుబడిన వారి లైసెన్సు లను రద్దు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్సై నరేష్, భద్రాచలం ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమభారత్ కుమార్ చేతుల మీదుగా 2 లక్షల రూపాయల ఆర్డర్ కాపీ



**ముస్తాబాద్ ఆగస్ట్ 04 వాయిస్ టుడే ప్రతినిధి:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన పెరమని రామకిష్టయ్య బిఆర్ఎస్ పార్టీకార్యకర్త 5 నెలల రోజుల క్రితం నడుచుకుంటూ వస్తున్న క్రమంలో- బావిలో పడి మరణించడం జరిగింది. అతనికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున అతడి భార్య అయిన నీలవ్వ,ఈరోజు హైదరాబాద్లోని తెలంగాణ భవన్లో బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమ భరత్ కుమార్ చేతుల మీదుగా 2,00,000/- రూపాయల ఆర్డర్ కాఫీ నీ ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్.పార్టీ అధ్యక్షులు భోంపెల్లి సురేందర్ రావు సుంచు మల్లయ్య పాల్గొన్నారు. ఆపదలో పార్టీ కార్యకర్తలను అధుకుంటున్న ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ముస్తాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం అని తెలిపారు.

## తుర్కపల్లి గ్రామంలో అంగన్ వాడి సెంటర్ మరమ్మతులు.. పరిశీలించిన డి పి ఓ. రవీందర్,



**ముస్తాబాద్ ఆగస్టు 04 వాయిస్ టుడే ప్రతినిధి:** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని తుర్కపల్లె గ్రామంలో డపిఓ. ఎనగందుల రవీందర్ సందర్శించారు గ్రామంలో లోని మురికి కాలువల్లు పాఠశాల లోనీ వంట గది నిర్మాణం గురించి అంగన్ వాడి సెంటర్ కు ప్రత్యేక మరమ్మతులు గురించి పరిశీలించడం జరిగింది గ్రామంలోనీ ఇంకుడు గుంతలు, విధుల్లో, డ్రై డే, ఫ్రై డే, కార్యక్రమాన్ని నిర్వహిస్తు గ్రామ స్థాయి ఉద్యోగుల కు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాశోల్లా పద్మ దుర్గాప్రసాద్, ఏఈ కార్యదర్శి శ్రీనివాస్, ఐకెబిసీసీ లీలరాణి, ఆశ వర్కర్ భారతి ,అంగన్ వాడి మేడం బాల్ లక్ష్మి వి ఏ ఓ, జమున, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

## కల్యాణ లక్ష్మి చెక్కులను మరియు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణి




**సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం మండలం, ఆగస్టు 4 (వాయిస్ టుడే):** తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పేదింటి అడపిల్ల వివాహనికి కల్యాణ లక్ష్మి చెక్కులను మరియు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గారి ఆదేశాలతో ఈరోజు తెల్లాపూర్ మున్సిపల్ ఆఫీస్ లో లబ్దిదారులకు మున్సిపాల్ ఛైర్మెన్ లలిత సోమిరెడ్డి,వైస్ చైర్మన్ రాములు గౌడ్,కమిషనర్,కౌన్సిలర్స్,కో ఆప్షన్ మెంబర్స్ లబ్దిదారులకు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చలో కోరుట్ల పద్మశాలి యుద్ధబేరి గోడ ప్రతుల ఆవిష్కరణ



**కొడిమ్యాల (ఆగష్టు 04/23) వాయిస్ టుడే.:** మండల కేంద్రంలోని పద్మశాలి సేవా సంఘం భవనంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు చెన్న దేవేందర్ ఆధ్వర్యంలో జరిపిన సమావేశంలో కోరుట్లలో జరుగుతున్న పద్మశాలి యుద్ధభేరి కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను కుల భాందవుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చెన్న దేవేందర్ మాట్లాడుతూ ఆగస్టు 13 ఆదివారం రోజున కోరుట్ల లో జరుగుతున్న పద్మశాలి యుద్ధభేరి మహాసభకు కొడిమ్యాల గ్రామ పద్మశాలి కుల బాంధవులందరు అధిక సంఖ్యలో విచ్చేసి పద్మశాలి ఐక్యతను చాటాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కొడిమ్యాల పద్మశాలి పట్టణ అధ్యక్షులు చెన్న దేవేందర్, ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాజేంద్రప్రసాద్, కోశాధికారి గాలిపెల్లి రాజు, ఉపాధ్యక్షులు మంచాల భూమేష్, ఉప కార్యదర్శి సామల శేఖర్, ట్రస్ట్ అధ్యక్షులు రాచర్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎల్లం పరమేశ్వర్, కోశాధికారి కొండ లక్ష్మణ్, యువజన సంఘం అధ్యక్షులు మచ్చ రాజు, ప్రధాన కార్యదర్శి వీరబత్తిని రాజు, కోశాధికారి అంకం మహేందర్, కార్యవర్గ సభ్యులు అయిట్ల గంగాధర్, పాసికంటి రాజేంద్రప్రసాద్, అడ్లగట్ట రమేష్, కాముని శ్రీనివాస్ మార్గం ప్రవీణ్, మార్గం రాజు, మిట్టపల్లి మల్లేశం, వడ్లకొండ మధు, చెన్న రమేష్, మంచాల శ్రీనివాస్, గుర్రం హరీష్, చెన్న రాజు, తడక హనుమన్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఆగస్టు 7వ తేదీన బీసీల దినోత్సవంగా జరుపుకోవాలి

**బిసి నాయకుడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక.. గుంజపడుగు హరిప్రసాద్**



**కరీంనగర్ ఆగష్టు 04(వాయిస్ టుడే):** బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడు బిందేశ్వరీ ప్రసాద్ మండల్ అని, వారి సూచనల ఫలితంగానే నేడు బీసీలు అనుభవిస్తున్న 27% రిజర్వేషన్ అని 1979 జనవరి ఒకటో తేదీన మొరార్జీ దేశాయ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు బిసి స్థితిగతుల మీద సమగ్రమైన నివేదికను ఇవ్వాలని బిందేశ్వరీ మండల్ ప్రసాద్ నేతృత్వంలోనే మండల్ కమీషన్ ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. బిందేశ్వరీ ప్రసాద్ మండల్ గారు దేశవ్యాప్తంగా బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను, ముఖ్యంగా విద్యాలో ఉద్యోగాలలో మరియు రాజకీయ వెనుకబాటుతనాన్ని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని అప్పటి జనాభా ప్రాతిపదికన 27% రిజర్వేషన్లను బీసీలకు ఇవ్వాలని మండల్ కమీషన్ సిఫార్సుల మేరకు 1990 ఆగస్టు 7న భారత పార్లమెంట్ బీసీ రిజర్వేషన్లను ఆమోదం చేయడం జరిగింది. ఈరోజు మనం అనుభవిస్తున్న విద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్లు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ సిఫారసు మేరకే ఆగస్టు 7న ఆమోదం పొందినటువంటి పవిత్రమైన దినాన్ని బీసీలందరూ ఆగస్టు 7ను సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని, ఆగస్టు 7 అనేది బీసీల దినోత్సవంగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని బీసీ కుల సంఘాలుగా కోరడం జరిగిందని వారు అన్నారు. బిందేశ్వరి ప్రసాద్ మండల్ తన నివేదికలలో బీసీల కోసం అనేకమైన సూచనలు సలహాలు అప్పటి కేంద్ర ప్రభుత్వానికి ఇవ్వడం జరిగిందని కానీ చాలా వరకు బిసిల సమస్యలను కేంద్ర ప్రభుత్వాలు పట్టించుకోలేదు. బిందేశ్వరీ ప్రసాద్ మండల్ వారి జీవితాంతం బీసీల అభివృద్ధి కోసమే పనిచేయడం జరిగిందని. వారు ఒక న్యాయమూర్తిగా, శాసనసభ్యుడిగా, రెండు సార్లు పార్లమెంట్ సభ్యుడిగా, భారత దేశంలోనే మొట్టమొదటి బిసి ముఖ్యమంత్రిగా బీహార్ రాష్ట్రానికి ఎన్నికై చరిత్ర లోకి ఎక్కడం జరిగిందని, వారు సేవలకు గాను భారత ప్రభుత్వం 2001లో వారి పేరు మీద పోస్టల్ ముద్రణ చేసి వారిని గౌరవించుకోవడం జరిగిందని, అలాంటి బిసి మహనీయుడి పేరు మీద కరీంనగర్ జిల్లాలో మొట్ట మొదటిసారిగా బీసీ కులాలలో సేవలు చేసినటువంటి కుల సంఘ నాయకులకు బిసి యూదులు అవార్డులను అందించి సన్మానం చెయ్యాలని నిర్ణయం చేయడం జరిగింది.

కావున కుల సంఘాల నాయకులు, బిసి సంఘా నాయకులు ఆగస్టు 7వ తేదీన కరీంనగర్ లోని ఫిలిం భవన్ జరిగే కార్యక్రమానికి హాజరై బిసిల ఐక్యతను చాటి చెప్పవలసిందిగా కోరుతున్నామని బిసి నాయకుడు, తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు ఈ విలేకరుల సమావేశంలో వారి వెంట బిసి నాయకులు మేకల చంద్రశేఖర్ యాదవ్, జక్కం సంపత్, జంపాల నర్సయ్య, కిన్నెర సురేష్, సింగిరాల వెంకటస్వామి, కర్రె శ్రీనివాస్, యసం శ్రీనివాస్ యాదవ్, విష్ణు, కృష్ణ యాదవ్, తూల బస్కర్ రావు, సుందరగిరి కొమరయ్య, సంపత్ యాదవ్, గడ్డం విరేందర్ తదితరులు పాల్గొన్నారు

# 2023-25 నూతన మద్యం పాలసీకి ఈ నెల18వరకు దరఖాస్తులు స్వీకరణ




**కామారెడ్డి జిల్లా, ఆగస్ట్04, (వాయిస్ టుడే ప్రతినిధి):** 2023-25 నూతన మద్యం పాలసీకి ఆశావాహుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించుటకు శుక్రవారం గజిట్ నోటిఫికేషన్ విడుదల చేశామని జిల్లా ఆబ్కారీ పర్యవేక్షకులు యస్.రవీంద్ర రాజు అన్నారు. గజిట్ నోటిఫికేషన్ విడుదల సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలోని కామారెడ్డి, దోమకొండ, ఎల్లారెడ్డి , బాన్సువాడ , బిచ్కుంద ఆబ్కారీ స్టేషన్ పరిధిలో 49 మద్యం దుకాణాలకు గాను గౌడ కులం, ఎస్సి, ఎస్టీ లకు మద్యం దుకాణాల రిజర్వేషన్ కు గురువారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ లక్కీ డ్రా తీశారన్నారు. 14 మద్యం దుకాణాలు రిజర్వేషన్ పోగా మిగతా 35 దుకాణాలు జనరల్ కు కేటాయించామని అన్నారు. ఇందుకోసం శుక్రవారం నుంచి దరఖాస్తుల స్వీకరణకు కలెక్టరేట్లో స్టేషన్ వారీగా 5 కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. ఈ నెల 18 న సాయంత్రం 6 గంటల వరకు దరఖాస్తులు స్వీకరించబడునని ఆయన తెలిపారు. దరఖాస్తు-లు నేరుగా సమర్పించాలని, పోస్టు ద్వారా , మెయిల్ ద్వారా స్వీకరించబడవని స్పష్టం చేశారు. వ్యక్తిగతంగా గాని, భాగస్వామ్యంగా గాని, సంస్థ గాని, రాష్ట్రంలోని ఎన్ని దుకా-ణాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చని రవీంద్ర రాజు తెలిపారు. దరఖాస్తు వెంట నాన్ రిఫండల్ రూ. 2 లక్షల డిమాండ్ డ్రాఫ్ట్ లేదా చలానా రూపంలో చెల్లించాలని తెలిపారు. ఆధార్, పాన్ కార్డు, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు జతపరచాలని అన్నారు. 21 సంవత్సరాల లోపు వ్యక్తులు అనర్హులని ఆయన స్పష్టం చేశారు. ఈ నెల 21 న సిరిసిల్ల రోడ్ లోని రేణుక ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో జిల్లా కలెక్టర్ సమక్షంలో లక్కీ డ్రా తీయబడునని, విజేతలు అదే రోజు లేదా మరుసటి రోజు లైసెన్సు ఫీజులో ఆరవ వంతు డబ్బులు చెల్లించాలని, లేనిచో డిఫాల్టర్గా మిగిలిపోతారని అన్నారు. జిల్లాలో 5 వేల జనాభాలోపు 3 దుకాణాలు, 5,001 నుండి 50వేల జనాభా లోపు 33 దుకాణాలు, ఒక లక్ష నుంచి 5 లక్షల జనాభా లోపు 9 దుకాణాలున్నాయని అన్నారు. నూతన మద్యం దుకాణదారులకు నవంబర్ 30 న స్టాక్ ఇవ్వడం జరుగుతుందని, డిసెంబర్ 1 నుంచి దుకాణాలను నడుపుకోవచ్చని రవీంద్ర రాజు తెలిపారు. ప్రెస్మీట్లో ఆబ్కారీ సి.ఐ.లు, ఎస్.ఐ.లు పాల్గొన్నారు.